



మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 50 | కర్నూలు | శుక్రవారం మార్చి 27 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi








# నగరానికి మరో మణిహారం

- ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు
- త్రిబుల్ ఆర్ నిర్మించేందుకు సన్నాహాలు
- ప్రణాళికలు రూపొందిస్తున్న అధికారులు





కర్నూలు, మార్చి 26 (శ్రీచక్ర ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ట్రాఫిక్? సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఇప్పటికే అవసరమైన చోట్ల రింగ్?రోడ్డుకు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ మేరకు అధికారులు సైతం నివేదికలు సిద్ధం చేస్తున్నారు. తాజాగా కర్నూలు నగరంలోనూ ఓఆర్?ఆర్? నిర్మించేందుకు ముందడుగు వేస్తోంది. కర్నూలు నగరంలో ట్రాఫిక్? రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. ఈ ఇబ్బంది ప్రధాన కూడళ్ల వద్ద ఎక్కువగా ఉంటోంది. దీంతో వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. బస్సులు, భారీ వాహనాలు రింగ్? రోడ్డులో వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఏ నగరంలోకి భారీ వాహనాల నో ఎంట్రీ నగరంలో భారీ వాహనాలు తిరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వీటిని నేరుగా బైపాస్ రోడ్డుపై వెళ్లే విధంగా ప్రణాళిక చేపట్టారు. దీనిలో భాగంగా నగరం చుట్టూ రింగ్‌రోడ్డు ఏర్పాటు చేయనున్నారు. బస్సులు, భారీ వాహనాలను సైతం బైపాస్? రోడ్డు నుంచి నేరుగా రింగ్? రోడ్డుకు అనుసంధానం చేసే విధంగా అధికారులు నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే నగర పాలక, ఆర్అండ్‌బీ అధికారులు రింగ్ రోడ్డు నిర్మించేందుకు అనుకూలమైన నిర్మిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ పనులు గనక వేగంగా పూర్తయితే నగరంలో ఉన్న ట్రాఫిక్ సమస్యలు కొంత మేర తీరుతాయి.ఏ రింగ్? రోడ్డుకు మాస్టర్ ప్లాన్? నగరంలో ట్రాఫిక్? రద్దీ వల్ల వాహనదారులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. రింగ్ రోడ్డు అందుబాటులోకి వస్తే గనక రోజువారీ వృత్తిరీత్యా పనులకు వెళ్లే వారికి ప్రయాణం సౌకర్యవంతంగా ఉంటుంది. రానున్న రోజులను దృష్టిలో ఉంచుకుని ఔటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదనలను అధికారులు రంగం సిద్ధం చేశారు. మాస్టర్ ప్లాన్ ఆధారంగా 200 అడుగుల వెడల్పుతో 17 కిలోమీటర్ల మేర రింగ్ రోడ్డు ఏర్పాటుకు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే నగర పాలక, ఆర్అండ్‌బీ అధికారులు రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలించారు. మూడు నెలల్లో డీపీఆర్ తయారు చేయనున్నారు. రింగ్ రోడ్డు ప్రతిపాదిత ప్రాంతంలో ఎన్ని వాహనాలు తిరుగుతున్నాయో అధికారులు అంచనా వేయనున్నారు. నిధులు మంజూరు అయితే పనులు ప్రారంభిస్తారు.ఏ అనుసంధానం చేసేలా చర్యలు కల్లూరు పట్టణం లక్ష్మీపురం బైపాస్ నుంచి కోడుమూరు రోడ్డు పెద్దపాడు సమీపం వరకు 7.2 కిలోమీటర్లు ఉంటుంది. పెద్దపాడు సమీపంలోని కోడుమూరు రోడ్డు నుంచి హైదరాబాద్ రహదారి ఎన్‌హెచ్-44 వద్ద మునగాలపాడు రోడ్డు వరకు 9.9 కిలోమీటర్లు మేర ఔటర్ రింగ్‌రోడ్డు అనుసంధానం చేయనున్నారు. సూరత్ హైవే మీదుగా వాహనాలు వెళ్లకుండా కోడుమూరు మార్గాన్ని ఉపయోగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. నగరంలో ఔటర్? రింగ్?రోడ్డు నిర్మాణ రూపకల్పనలో భాగంగా భవనాలు, ప్రైవేటు భూములు కోల్పోకుండా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఎక్కువ భాగం ప్రభుత్వ భూమిలోనే వెళ్ల విధంగా సన్నాహాలు చేస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ తెలిపారు.



## మార్కాపురం ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటన

మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 5వేల పరిహారం

న్యూఢిల్లీ,మార్చి26(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం సమీపంలో జరిగిన ప్రమాదం అత్యంత విషాదకరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఈ మేరకు పీఎంఓ



కార్యాలయం ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ప్రకాశం జిల్లాలోని మార్కాపురం మండలం రాయవరం సమీపంలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రమాదంపై స్పందిస్తూ, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించింది. జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## మార్కాపురం వద్ద ఘోర బస్సు ప్రమాదం

టిప్పర్‌ను ఢీకొని మంటల్లో దగ్ధం

13మంది ప్రయాణికుల మృతి

పలువురికి తీవ్ర గాయాలు

మార్కాపురం,మార్చి26(శ్రీచక్ర) : మార్కాపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాయవరం సమీపంలో పలకల క్వారీల వద్ద టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సుతో పాటు టిప్పర్‌లోనూ మంటలు చెలరేగాయి. ప్రమాదంలో బస్సులోని 13 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. వారి మృతదేహాలను వెలికితీశారు. మరో 28 మందికి గాయాలయ్యాయి. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంతో బస్సు, టిప్పర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. బస్సును హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తించారు. గురువారం తెల్లవారు జామున ఆరుగంటల సమయంలో ఈ ఘోరం జరిగింది. ఘటనాస్థలికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను మార్కా పురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.బస్సు తెలంగాణ లోని జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కనిగిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో బస్సు వెనుక భాగంలో ఉన్నవారు బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ముందు భాగంలో ఉన్నవారు ప్రాణాలతో బయటపడ్డారు. మృతుల్లో కనిగిరి, వింజమూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలాన్ని మార్కాపురం జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. మృతుల వివరాలు.. సీహెచ్ మనోజ్‌కుమార్ (18), వింజమూరు, సీహెచ్ సుజాత (45), వింజమూరు, సీహెచ్ మేఘన (19), వింజమూరు, టి. నరేంద్ర (25), నల్లగొండ్ల, టి. చందన (21), నల్లగొండ్ల, టి. చందు (6), నల్లగొండ్ల , కె. ప్రకాశ్ (17), అయ్యవారిపల్లె, కె.అయ్యన్న (18), (ఎర్రబొట్లపల్లె) వి. గురవయ్య (60), చింతగుంట్ల, కె.అబ్రహం (42), చోడవరం, పి.మహేంద్రరెడ్డి (17), చోడవరం రామచంద్ర ప్రవీణ్ (21), చోడవరం, ఎ.సౌజన్య (22), పెదారికట్ల ఉన్నారు. ఈ ప్రమాదంపై సీఎం చంద్రబాబు,ప్రధాని మోడీ, మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తెలంగాణలోనినిర్మల్ నుంచి నెల్లూరుకు ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు.

## మార్కాపురం మృతులకు కేబినేట్ సంతాపం

మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పున పరిహారం

క్షగాత్రులకు 2 లక్షల పరిహారం ఇవ్వాలని నిర్ణయం



అమరావతి,మార్చి26(శ్రీచక్ర) ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ కేబినెట్ భేటీలో చర్చించారు. మృతుల కుటుంబాలకు మంత్రివర్గం ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా బస్సు ప్రమాద బాధితులకు ఏపీ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలను పర్యవేక్షించాలని మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. బస్సు ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మార్కాపురం మండలం రాయవరం సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 14 మంది సజీవ దహనం అయ్యారు. ప్రైవేటు బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో 14 మంది చనిపోగా.. 21 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రులకు తరలించారు.

# మార్కాపురం ప్రమాదంపై మంత్రుల దిగ్భ్రాంతి

ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందన్న డిప్యూటి సిఎం పవన్

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం



అమరావతి,మార్చి26 (శ్రీచక్ర) : మార్కాపురం సమీపంలో రాయ వరం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రయాణికులు సజీవ దహనమైన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 13 మంది సజీవ దహనం అయ్యారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలను జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నానని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా పవన్ కల్యాణ్ తెలిపారు. టిప్పర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం అత్యంత విషాదకర మని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు సజీవదహనం కావడంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా ఉన్నతాధికారు లను మంత్రి అదేశించారు. ఈ ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందగానే.. హుటాహుటిన విజయవాడ నుంచి రాయవరానికి హోం మంత్రి అనిత బయలుదేరారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కట్టు దిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు ఈ సందర్భంగా మంత్రి అనిత భరోసా ఇచ్చారు. ఈ ప్రమాద ఘటన కారణంగా చేపట్టిన సహాయక చర్యలను మంత్రి అనిత ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. రాయవరం వద్ద ప్రమాద ఘటనలో మృతుల ఆత్మలకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడంపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కటుంబాలకు అండగా ఉంటామన్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అంది స్తామని హామీ ఇచ్చారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు సేకరించి.. వాటిని వారి బంధువులకు తెలియ పర్చాలని మార్కాపురం జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రయాణాల్లో నిబంధనలు పాటిం చాలని డ్రైవర్లకు సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలంటూ బస్సు డ్రైవర్లకు స్పష్టం చేశారు. బస్సుల్లో ప్రయాణికులను జాగ్రత్తగా గమ్యస్థానాలకు చేర్చేలా చూడాలని వారిని మంత్రి సవిత కోరారు.సజీవ దహనం ఘటన తీవ్ర ఆవేదనకు గురి చేసిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత

ప్రత్యేక సమావేశం ఏర్పాటుపై స్పీకర్ వెల్లడి

అమరావతి,మార్చి26(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక అడుగు పడిందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. రాజధాని అమరావతి చట్టబద్ధత కోసమే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం వెలగపూడిలోని సచివాలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. మార్చి 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరగనుందని చెప్పారు. అమరావతిని రాజధానిగా గుర్తించాలనే అంశంపై ఇప్పటి వరకు చట్టపరమైన స్పష్టత లేదని పేర్కొన్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. విజయవాడ - అమరావతి ప్రాంతమే రాష్ట్ర రాజధానిగా ఉండాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి.. ఆ వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని స్పీకర్ స్పష్టం చేశారు. ?కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతిని రాజధానిగా ఆమోదించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ఈ బిల్లు పార్లమెంట్‌లో పాస్ కావాల్సి ఉందన్నారు.ఏప్రిల్ 4 వరకు పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయని.. ఈ నేపథ్యంలో ఏపీ అసెంబ్లీ చేసే ఈ తీర్మానాన్ని వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టం చేయించేలా నిర్ణయం తీసుకుంటారని స్పీకర్ తెలిపారు. ఈ చట్టం పూర్తి అయితే రాజధాని విషయంలో కొందరు చేస్తున్న విమర్శలకు శాశ్వతంగా తెరపడుతుందన్నారు.

# సంపాదకీయం

## ట్రంప్ మూర్ఖానికి ప్రపంచదేశాలు మూల్యం!

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఈ సంవత్సరపు అతిపెద్ద విలన్లుగా ప్రపంచంలో అవతరించారు. తమ యుద్ధ దాహానికి ప్రపంచాన్ని బలి తీసుకున్నారు. ఆయుధ సంపత్తి ఉందికదా అని ఇరాన్‌పై విచ్చలవిగిగా జరిపిన బాంబు దాడిలో ఇప్పటికే ఇరాన్ బాగా దెబ్బతింది. ఇరాన్ దాడుల్లో గల్ఫ్ దేశాలు కూడా దెబ్బిన్నాయి. ఈ క్రమంలో ఏం సాధించారో ట్రంప్ ప్రపంచానికి చెప్పాలి. గతంలో ఇరాక్‌లో ఇలాంటి దడి చేసి సద్దాం హెస్సేన్‌ను ఉరేశారు. ఇక్కడ ఖమేనీని చంపేశారు. వీరి యుద్దాలు ప్రపంచానికి సంకటంగా మారాయి. ట్రంప్ తీరుతో ప్రపంచం కొరివితో తలగోక్కున్నట్లుగా తయారయ్యింది. ఇరాన్‌ను లొంగదీసుకుంటానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. క్రమంగా వెనక్కి జారుకున్నారు. చర్చలు జరుగుతు న్నాయని, ఐదు రోజులపాటు యుద్దానికి విరామం ఇస్తున్నామని ప్రకటించారు. అయితే, ఇరాన్ మాత్రం.. యుద్ధం మొదలైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ.. తమకూ అమెరికాకు మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని, తాము చర్చలకు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. మీరు దాడులు మొదలు పెట్టి మీరే షరతులు పెడతారా అని నిలదీసింది. మేమూ షరతలు పెడతామని చెప్పింది. మొత్తమ్మీద, ట్రంప్ మాటలకు విశ్వసనీయత లేద ని, రోజుకో మాట మాట్లాడటమే ఆయన తీరని మరోసారి రుజువైంది. ఏదేమైనా.. ట్రంప్ వెనక్కి తగ్గటం మాత్రం కాదనలేని వాస్తవం. ట్రంప్ తీరుపై స్వదేశంలోనూ తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇజ్రాయిల్ కోల్పోయిందేమీ లేదు క ఆనీ, అమెరికా భారీగా నష్టాన్ని మూటగట్టుకుంది. ఓ రకంగా చెప్పాలంటే యుద్ధంలో ఇరాన్ గెలిచిందనే చెప్పాలి. ఇరాన్ మీద కయ్యానికి కాలు దువ్వినప్పుడు అమెరికా–ఇజ్రాయెల్ లకు ఓ స్పష్టమైన లక్ష్యం లేదు. ఖమేనీ సారథ్యంలోని ప్రభుత్వాన్ని పడగొడతామని ఒకసారి, ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా చూడటం అని మరోసారి, ఇరాన్ నుంచి అమెరికాకు ముప్పు పొంచి ఉందని, ఆ దేశాన్ని లొంగదీసుకుంటామని ఇంకోసారి.. ఇలా పూటకో మాట చెప్పారు ట్రంప్. మరోవైపు, తమ మీద రుద్దిన ఈ యుద్దాన్ని ఎదుర్కొని తమ దేశ సమగ్రతను కాపాడుకునే ఏకైక, స్పష్టమైన లక్ష్యంతో ఇరాన్ యుద్ధంలోకి దిగింది. అంతులేని యుద్దాలకు ముగింపు పలుకుతానని, అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్.. అమెరికాకు ఏ విధంగానూ అవసరం లేని యుద్ధం చేస్తున్నారన్న భావన అమెరికన్లలో వ్యాపించింది. తాము కట్టిన పన్నుల్ని నెతన్యాహూ కోసం ఎందుకు ఖర్చు చేస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, అమెరికాలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత పెరిగాయి. స్థిరచిత్తం లేని ట్రంప్ మాటలతో, చేతలతో అమెరికా అధ్యక్ష పదవి ఓ జోకులాగా తయారైంది. స్వయంగా ట్రంప్ మద్దతుదారులు కూడా ఈ యుద్దాన్ని సమర్థించటం లేదు. సర్వేల్లో ట్రంప్ ప్రజాదరణ రోజురోజుకీ దిగజారుతోంది. మరోవైపు, ఈ ఏడాది చివర్లో అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికలు జరగనున్నాయి. అధికారపక్షమైన రిపబ్లికన్ పార్టీకి పరిస్థితులు ఏమాత్రం సానుకూలంగా లేవన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, తాజాగా వెనక్కి తగ్గారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనెజువెలాలో అధ్యక్షుడు మదురో అధికారిక నివాసంపై దాడి చేసి రాత్రికి రాత్రి కిడ్నాప్ చేసి అమెరికాకు తీసుకొచ్చిన ట్రంప్.. ఇరాన్ మీద కూడా అదే ఎ÷–లాన్ అమలు చేయాలని భావించారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ రాజధాని టెహ్రాన్‌లో సైనిక, పౌర ఉన్నతాధికారులతో సమావేశమైన తరుణంలో వారి మీద అమెరికా, ఇజ్రాయెల్ అకస్మాత్తుగా బాంబులు కురిపించాయి. వారిని హత్య చేసి యుద్ధం ప్రారంభించాయి. ఖమేనీ హత్య తర్వాత.. అప్పటి వరకూ ఉన్న అంతర్గత విభేదాలు, ప్రభుత్వం మీద ఉన్న అసమ్మతిని కూడా పక్కనపెట్టి.. దేశ పరిరక్షణకు యావత్ ఇరాన్ ఒక్కటైంది. ఆ దేశంలోని ప్రతీ పట్టణంలో.. ఓవైపు క్షిపణులు, బాంబులు పడుతున్నా కూడా బెదరకుండా.. రోడ్ల మీదికి పెద్ద సంఖ్యలో వచ్చి ప్రభుత్వానికి మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలు జరిపారు. ఇప్పటికీ ఇవి కొనసాగుతున్నాయి. ఇరాన్ బలాబలాలేమిటి అన్నది సమగ్రంగా సమీక్షించకుండానే ట్రంప్ ఈ యుద్ధంలోకి దిగారు. అమెరికా సైన్యాధికారులతో సంప్రదించలేదు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నేతృత్వంలోని శక్తిమంతమైన యూదు లాబీ మాటలువిని ట్రంప్ యుద్ధం నిర్ణయం తీసుకున్నారని స్వయంగా అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం డైరెక్టర్ జో కెంట్ వెల్లడించి నిరసనగా పదవికి రాజీనామా చేశారు.


## గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ డెలివరీ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, మార్చి 26 (శ్రీచక్ర): గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ డెలివరీ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి హెచ్చరించారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోని సంపూర్ణ ఇండెన్ గ్యాస్ గోడౌన్ ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా గ్యాస్ గోడౌన్ ను పరిశీలిస్తూ ప్రతి రోజు ఎన్ని గ్యాస్ సిలిండర్ లను సరఫరా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ ను పరిశీలిస్తూ, ర 6 డొమెస్టిక్ సిలిండర్లు,11 కమర్షియల్ సిలిండర్ లు తక్కువగా ఉండడం పట్ల కలెక్టర్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం మీద అసహనం వ్యక్తం చేస్తూ, వెంటనే వారికి నోటీస్ లు ఇవ్వాలని కలెక్టర్ డి ఎస్ ఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ డెలివరీ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.అదే విధంగా గో డౌన్ పరిధిలో నిబంధనల ప్రకారం అగ్ని మాపక భద్రతా చర్యలను పాటించకపోవడం ఏంటని ప్రశ్నిస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు. గ్యాస్ డెలివరీ బాయ్ లకు జీత భత్యాలు సరిగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అప్పుడే వారు గ్యాస్ డెలివరీ చేసే ఇంటి వద్ద అధిక వసూలు చేయరని కలెక్టర్ తెలిపారు. వారికి జీత భత్యాలు ఇవ్వకపోవడం వల్ల అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, అందువల్ల పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వస్తుందని కలెక్టర్ తెలిపారు. డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో గ్యాస్ కొరత లేదని, 18 వేల సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ ప్రజలు గ్యాస్ ను పొదుపుగా వాడుకోవాలని, డొమెస్టిక్ సిలిండర్లను వంటకు మాత్రమే ఉపయోగించుకోవాలని, గీజర్లకు, వాహనాలకు, ఇతర అవసరాలకు వాడుకోకూడదని జాయింట్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఎస్ఓ రాజా రఘువీర్, అగ్ని మాపక శాఖ అధికారి జయసింహ, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ అలంకరణలో మూల బృందావనం

మంత్రాలయం, మార్చి 26,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీమఠంలో శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని స్వర్ణ అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. గురువారం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఆదేశానుసారం మూల బృందావనానికి విశేష పంచామృతాభిషేకం, తులసి అర్చన, ఉత్సవ రాయల పాద పూజ, కనక మహా పూజ, నిత్య నిర్మల్య అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మూల బృందావనానికి స్వర్ణ కవచాలు, ప్రత్యేక పూలతో అలంకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం మఠం ప్రాకారంలో ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను, కొయ్య, వెండి, బంగారు రథోత్సవాలపై ఉంచి అశేష భక్తుల నడుమ వైభవంగా ఊరేగించారు.అనంతరం ప్రహ్లాద రాయలకు ఉయ్యాల సేవ చేసి మహా మంగళహారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు.




## నేడు శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి జాతరకు.. రండి.. రా..రండి..

–ఆలయ అధ్యక్షులు, ప్రధాన అర్చకులు శ్యామాచార్.. ఆహ్వానం..
విద్యుత్ దీప అలంకరణలో పంచముఖి.. ఆలయం












మంత్రాలయం, మార్చి 26,(శ్రీచక్ర) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి తపస్సు చేసిన పుణ్య స్థలం మంత్రాలయం సమీపంలో ని కర్నాటక రాష్ట్రంలో కొలువు తీరిన శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి జాతర నేడు ( శుక్రవారం) శ్రీ రామనవమి సందర్భంగా ఆలయ అధ్యక్షులు, ప్రధాన అర్చకులు శ్యామాచార్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరుగుతుంది. జాతర సందర్భంగా పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయానికి విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.మహారథ మహోత్సవం తిలకించేందుకు కర్నాటక రాష్ట్రంతో పాటు తెలంగాణ, ఆంధ్ర నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు. శ్రీరామనవమి పురస్కరించుకుని పంచముఖి ప్రాణ దేవుడు శ్రీ ఆంజనేయ స్వామికి వేకువ జామున నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించిన తరువాత పంచముఖి ఆంజనేయ స్వామికి అశేష భక్త జనం మధ్య మహా రథోత్సవం నిర్వహిస్తారు. శ్రీ రామనవమి సందర్భంగా భక్తులు శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకుని స్వామి కృపా కటాక్షం పొందగలరని అలాగే మహా రథోత్సవంలో పాల్గొని స్వామి ఆశీస్సులు అందుకోవాలని ఆలయ అధ్యక్షులు, ప్రధాన అర్చకులు శ్యామాచార్ భక్తులకు ఆహ్వానం పలికారు.

## బుట్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా,





ఎమ్మిగనూరు మార్చి, 26 (శ్రీ చక్ర): బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బి.అగ్రహారం, పరమాన్ దొడ్డి గ్రామాలకు వేసవికాలంలో త్రాగునీటి సమస్యను నివారించేందుకు ట్యాంకర్ల ద్వారా గ్రామాలకు మంచినీటి సరఫరా చేస్తున్నారు.గోనెగండ్ల మండలాల పరిధిలోని పరమాన్ దొడ్డి, బి. అగ్రహారం గ్రామాలలో తీవ్ర తాగునీటి కొరత నెలకొనడంతో గ్రామ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోజువారీ అవసరాలకు కూడా సరిపడా నీరు సక్రమంగా అందకపోవడంతో గ్రామంలోని ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యలను గమనించిన పరమాన్ దొడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమప్ప,చిరంజీవి,బి.అగ్రహారం గ్రామ సర్పంచ్ రంగారెడ్డి,నూకల వెంకటేష్,ఉపేంద్ర,శేఖర్ తో కలిసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త,మాజీ ఎంపీ బుట్టా రేణుక దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని ప్రజలు త్రాగునీటి సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నారని సవివరంగా తెలియజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన బుట్టా రేణుక గ్రామంలోని త్రాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలను దృష్టిలో ఉంచుకొని అత్యవసరంగా బుట్టా ఫౌండేషన్ అధినేత మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠకి సమాచారం అందించారు. ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన వెంటనే చర్యలు చేపట్టి, బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాలకు మంచినీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు.ఈ ట్యాంకర్ల ద్వారా గ్రామ ప్రజలకు తక్షణమే స్వచ్ఛమైన తాగునీరు అందించడంతో, కొంతవరకు నీటి సమస్యకు ఉపశమనం లభిస్తుందన్నారు.నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో మేలు చేస్తుందన్నారు.ఈ సేవా కార్యక్రమంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యలను అర్థం చేసుకుని వెంటనే స్పందించిన బుట్టా రేణుక,బుట్టా శివనీలకంఠ కి గ్రామంలోని ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందించడం అభినందనీయమని గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గ్రామంలోని త్రాగునీటి సమస్యలను నివారించడంలో గ్రామంలోని ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా జైలు మరియు మహిళా జైల్లను ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి





కర్నూలు లీగల్, మార్చి 26(శ్రీ చక్ర ): పంచాలింగాలలోని కర్నూలు జిల్లా జైలు మరియు మహిళా జైల్లను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. లీలా వెంకట శేషాద్రి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు. ఖైదీలకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు పైబడిన ఖైధిలకు అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధిలకు అందించే ఆహారాన్ని చర్యలను పరిశీలించారు. ఖైధిలను కోర్ట్ వాయిదాలకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించాలన్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్లైన్ నెంబర్ 15100పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సులోచన మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో తనిఖిలు చేసిన డి సీ ఓ పద్మజ..,

కోట: మార్చి 26 (శ్రీ చక్ర):కోట మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల జిల్లా డిసిఓ పద్మజ గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.మొట్టమొదటగా వంటశాలను తనిఖీ చేసి రోజువారి మెనూని క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం వసతి గృహాలను తనిఖీ చేసి విద్యార్థులతో ముఖాముఖి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.విద్యార్థులకు సకాలంలో ప్రభుత్వం అందించే వసతులును అందించాలని తెలిపారు.అదేవిధంగా విద్యాభివృద్ధి లో మెలకువలు అలవర్చుకునే విధంగా విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అద్దూరి. వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు ఉన్నారు.



## వేసవికాలంలో ఈత రాని పిల్లలను కాల్వలు, కుంటలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లనీయవద్దు

### పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి:కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, మార్చి 26 (శ్రీచక్ర): వేసవికాలవు సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో చిన్నపిల్లలు ఈత కోసం కాల్వలు, కుంటలు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్యేకంగా గ్రామాలు, పల్లెల్లో మరియు పట్టణ శివారు ప్రాంతాల్లో ఉన్న కాల్వలు, కల్వర్టులు, చెరువులు మరియు నదులలో అకస్మాత్తుగా జారిపడే ప్రమాదం ఉండటం వల్ల చిన్నపిల్లలు ప్రాణాపాయ పరిస్థితుల్లో పడుతున్న ఘటనలు ప్రతి సంవత్సరం చోటు చేసుకుంటున్నాయన్నారు. కర్నూలు ఎస్పీ పిల్లల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.చిన్నపిల్లలను ఒంటరిగా బయటకు వెళ్లనీయవద్దు. కాల్వలు, కుంటలు, చెరువులు, నదుల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి. ఈత రాని పిల్లలు నీటి కుంటల దగ్గరికి వెళ్లకుండా ఖచ్చితంగా నియంత్రించాలి.పిల్లలకు నీటి ప్రమాదాల గురించి ఆయా గ్రామాల పెద్దలు, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలి. లోతైన ప్రాంతాలను గుర్తించి పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు గాని, డయల్ 112 కు గాని లేదా డయల్ 100 కు గాని సమాచారం ఇవ్వాలి.వేసవికాలంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

## కల్తీ ఆహారం పై తనిఖీలు నిర్వహించి ప్రజారోగ్యాన్ని కాపాడాలి

### హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, వీధి వ్యాపార కేంద్రాలలో క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేయండిxజిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, మార్చి 26 (శ్రీచక్ర): కల్తీ ఆహారం పై తనిఖీలు నిర్వహించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆహార భద్రత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కర్నూలు జిల్లాలో ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యతగా తనిఖీ ల నిర్వహణకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక అమలుపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, వీధి వ్యాపార కేంద్రాలలో క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. నిరంతర నిఘా ఉంటేనే కల్తీ రహిత జిల్లాగా కర్నూలును తీర్చిదిద్దడం సాధ్యమవుతుందన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందేలా చూడటం ప్రధాన లక్ష్యం అన్నారు. జిల్లాలో ఉన్న ఫుడ్ స్టాల్స్‌పై తనిఖీలను నిర్వహించేందుకు ఒక కార్యాచరణను రూపొందించి, రాబోయే మూడు నాలుగు నెలల్లో తనిఖీలను పూర్తి చేయాలని కలెక్టర్ ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. ఆహార పదార్థాలలో అసలైన వస్తువు ఏదో, నకిలీ వస్తువు ఏదో ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయడానికి ఒక పట్టిక రూపంలో సమాచారాన్ని సిద్ధం చేయాలన్నారు. కల్తీ లేని ఆహారంపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన పెంచడానికి డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో డెమోలు (ప్రదర్శన) లను ఏర్పాటు చేయాలన్నారు. జూన్ నెల నుండి పాఠశాలలు పునఃప్రారంభమైనప్పుడు సంబంధిత డెమో లను మరింత విస్తృతంగా చేపట్టాలన్నారు.రెస్టారెంట్ లలో బిర్యానీలలో కలర్ లు కలపడం, అమ్ముడవని చికెన్ బిర్యానీ, చికెన్ ఫ్రై ను ఫ్రిజ్‌లో పెట్టి, మరుసటి రోజు కస్టమర్లకు వేడి చేసి కస్టమర్లకు ఇవ్వకూడదని, వాడిన నూనెనే మళ్ళీ మళ్ళీ వేడి చేసి వాడటం, స్ట్రీట్ ఫుడ్ ల గోబీ లలో కలర్ లు కలపడం, చైనీస్ సాల్ట్ వాడడం లాంటివి చేయకుండా నిరంతరం తనిఖీలు చేయాలని, ప్రజారోగ్యమే పరమావధిగా అధికారులు పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజా గోపాల్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కూర్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంపూజాలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి

కల్లూరు, మార్చి 26 (శ్రీచక్ర): కల్లూరు అర్బన్ 32వ వార్డు పరిధిలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం ధర్మకర్త చిలుకూరి సత్యవీర ప్రతాప్ ఆహ్వానం మేరకు గురువారం ఆలయంలో శ్రీ రామ జయ రామ జయ జయ రామ అఖండ భజన మరియు హోమం కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక 32వ వార్డు మాజీ కార్పొరేటర్ సాన శ్రీనివాసులు , 28వ వార్డు మాజీ కార్పొరేటర్ నారాయణరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ అక్కిమి హనుమంత రెడ్డి, పందిపాడు ఆదినారాయణ రెడ్డి, ముజఫర్ నగర్ మధుసూదన్ రెడ్డి దాసరి మోహన్,శ్రీను , నాయకంటి సుందరం, మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురిపై జిల్లా బహిష్కరణ

### ఇప్పటివరకు 8 మంది జిల్లా బహిష్కరణ కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి




కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కర్నూలు, మార్చి 26 (శ్రీచక్ర): జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులపై జిల్లా బహిష్కరణ చేసినట్లు కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ . సిరి, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా బహిష్కరణకు గురైన ఈ ముగ్గురు వ్యక్తులు కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు మండలం, పి. రుద్రవరం గ్రామంకు చెందిన వారు మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు , కుర్వ మధు ఏ పుండుకూర మధు, మిట్టగేరి కుర్వ మధసూధన్ ఏమధు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో ఈ ముగ్గురిపై కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ . సిరి గురువారం జిల్లా బహిష్కరణ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ లో మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లుపై రౌడీషీట్ నెంబర్ 140 ఉంది. కుర్వ మధుపై రౌడీషీట్ నెంబర్ 141 ఉంది. క్రిమినల్ కేసులలో నిందితులుగా ఉన్నారు. ఈ పై వ్యక్తులు గతంలో తీవ్రమైన నేరాలకు, ముఖ్యంగా హత్యలకు సంబంధించిన కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించినందున , ప్రజల్లో భయాందోళనలు సృష్టించే అవకాశం ఉన్న నేపథ్యంలో చట్టపరమైన నిబంధనల ప్రకారం జిల్లా బహిష్కరణ విధించినట్లు తెలిపారు. పై తెలిపిన కేసుల్లో పలు మార్లు రిమాండ్ కు వెళ్లినప్పటికీ కూడా వీరి ప్రవర్తనలో ఎటువంటిమార్పు రాకపోగా, మరి ఎక్కువగా వివిధ రకాల కేసులలో పాల్గొంటున్నారని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ యొక్క ప్రతిపాదనల మేరకు వీరి యొక్క క్రిమినల్ రికార్డులను నిశితంగా పరిశీలించిన మీదట జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ముగ్గురి పై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు చెడు నడత కలిగిన ఎనిమిది మందిపై వడ్డే రామాంజనేయులు, పటాన్ ఇమ్రాన్ ఖాన్, వడ్డే తులసి కుమార్, వడ్డే రేవంత్ కుమార్, వడ్డే శివ కుమార్, మిట్టగేరి కుర్వ వెంకటేశ్వర్లు, కుర్వ మధు ఏ పుండుకూర మధు, మిట్టగేరి కుర్వ మధసూధన్ ఏమధులు బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు భంగం కలుగజేసే వారి పై ఇలాంటి చర్యలు కొనసాగుతాయని, అరాచక శక్తులుగా మారి , ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలుగ జేసే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే అటువంటి వారి పై జిల్లా బహిష్కరణతో పాటు పీడి యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని, ప్రశాంతంగా, మంచిగా, బుద్ధిగా జీవించాలని జిల్లా ఎస్పీ కోరారు. ఇటువంటి చెడు నడత కలిగిన చాలామంది పేర్లు జిల్లా బహిష్కరణ పరిశీలనలో ఉన్నాయని, మంచి ప్రవర్తనతో జీవించాలని కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి: జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ డిమాండ్



కర్నూలు, మార్చి 26 (శ్రీచక్ర): దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలనే డిమాండ్పై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కర్నూలు జిల్లా ఇంచార్జి గాడి అరుణ్ కుమార్ ఘాటుగా స్పందించారు. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ మరియు జనసేన దళిత క్రైస్తవుల ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో పోరాడాలని పిలు పునిచ్చారు. ప్రసంగంలోని ప్రధానాంశాలు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధం దళిత క్రైస్త వులకు ఎస్సీ హోదాను నిరాకరిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అత్యంత అన్యాయమని, బాధాకర మని పేర్కొన్నారు. కేవలం మతం మారినంత మాత్రాన ఒక వ్యక్తి ఎదుర్కొనే సామాజిక వివక్ష లేదా అతని కులం మాయమైపోదని, సమాజం చూసే దృక్పథం అలాగే కొనసాగుతుందని వాదించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం మతం వ్యక్తిగత విశ్వాసమని, మతం ఆధారంగా పౌరుల హక్కులను నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. అట్రాసిటీ యాక్ట్ అమలుపై ఆందోళన రాష్ట్రంలో మతం మారిన దళిత క్రైస్తవులపై కూడా కులం పేరుతో దాడులు, అత్యాచారాలు యథేచ్ఛగా జరుగుతున్నా యని ఆవేదనవ్యక్తంచేశారు. వీరికి ఎస్సీ అట్రాసిటీ యాక్ట్ రక్షణ కల్పించకపోతే భవిష్యత్తులో ఈ దాడులు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాజకీయ పక్షాల ద్వంద్వ వైఖరిపై విమర్శలు గత ఎన్నికల్లో దళిత క్రైస్తవుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన నాయకులు ఇప్పుడు వారి హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు జరుగుతున్న అన్యాయంలో కొన్ని జాతీయ పార్టీలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రాంతీయ పార్టీలు పరోక్షంగా సహకరిస్తున్నాయని ఆరోపించారు. బీఎస్పీ డిమాండ్లు 1956లో సిక్కులకు, 1990లో బౌద్ధులకు కల్పించిన విధంగా దళిత క్రైస్తవులకు కూడా ఎస్సీ హోదా కల్పించేలా తక్షణమే రాజ్యాంగ సవరణ చేయాలి. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఎంపీలు ఏకతాటి పైకి వచ్చి ప్రధాన మంత్రి, రాష్ట్రపతికి అధికారిక లేఖలు రాయాలి. సమస్య పరిష్కారం కాకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని అరుణ్ కుమార్ హెచ్చరించారు.

## ఘన వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించాలి

### తడి, పొడి చెత్తా వేర్వేరుగా సేకరించాలి- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్






కర్నూలు, మార్చి 26 (శ్రీచక్ర): నగరంలో ఉత్పత్తి అవుతున్న చెత్తను (ఘన వ్యర్థాలను) శాస్త్రీయ విధానాలతో సమగ్రంగా నిర్వహించేందుకు సేకరణ, వర్గీకరణ, ప్రాసెసింగ్, రీసైక్లింగ్, శానిటరీ ల్యాండ్‌ఫిల్లింగ్ వంటి ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. గురువారం ఆయన గార్గేయపురం డంప్‌యార్డును పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా మొదటిగా మూల స్థాయిలోనే (సోర్స్ సెగ్రిగేషన్) తడి, పొడి, హానికర వ్యర్థాలను వేర్వేరుగా విభజించడం అత్యవసరమని తెలిపారు. తదుపరి డోర్ టు డోర్ కలెక్షన్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసి, సేకరించిన చెత్తను మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎంఆర్ఎఫ్) సెంటర్‌కు తరలించి, రీసైక్లబుల్, నాన్ రీసైక్లబుల్ వ్యర్థాలుగా వర్గీకరించాలన్నారు. తడి వ్యర్థాలను విండో కంపోస్టింగ్, వర్మి కంపోస్టింగ్ విధానాల ద్వారా సేంద్రీయ ఎరువులుగా మార్చిడి చేయడం, ఇన్‌ఓర్గానిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ యూనిట్లకు పంపించడం చేపట్టాలన్నారు. డంప్‌యార్డులో పేరుకుపోయిన పాత చెత్తను బయో మైనింగ్, బయో రిమిడియేషన్ సాంకేతికతల ద్వారా శాస్త్రీయంగా శుద్ధి చేసి, వినియోగయోగ్యమైన భూమిని తిరిగి పొందాలని ఆదేశించారు. చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి (వేస్ట్ టు ఎనర్జీ) ప్రాజెక్ట్‌ను వేగవంతం చేసి, 15 ఎకరాల్లో చేపట్టిన బయో మైనింగ్ పనులను రోజువారీ లక్ష్యాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు మెరుగుదలకు డేటా మేనేజ్‌మెంట్, డోర్ టు డోర్ కవరేజ్, శానిటేషన్ పనుల మానిటరింగ్‌పై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ఎంఆర్ఎఫ్ ప్లాంట్‌తో పాటు డంప్ యార్డులో జరిగే ప్రతి ప్రక్రియకు లాగ్‌బుక్స్ నిర్వహించాలని స్పష్టం చేశారు. వర్మి కంపోస్టింగ్ ద్వారా ఉత్పత్తి అయ్యే ఎరువుల నిల్వ, పంపిణీ, విక్రయాలపై ప్రత్యేక రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన శానిటేషన్ ఇంస్పెక్టర్ యువరాజుకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలోకార్యదర్శి నాగరాజు, డిఈఈ పవన్, శానిటేషన్ ఇంస్పెక్టర్ లోకేష్, స్వచ్ఛ సర్వేక్షన్ సిబ్బంది, పాల్గొన్నారు.











### జనగణన-2027 ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా నియమ నిబంధనల ప్రకారం కచ్చితంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు, మార్చి 25 (శ్రీచక్ర): జనగణన-2027 ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా నియమ నిబంధనల ప్రకారం కచ్చితంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. గురువారం జనగణన?2027 తొలి దశలో నిర్వహించనున్న గృహ జాబితా (హౌస్ లిస్టింగ్) మరియు గృహ జనగణన కార్యక్రమాల అమలుకు సంబంధించి ఫీల్డ్ ట్రైనర్స్ మరియు సంబంధిత అధికారులకు కర్నూలులోని జి. పుల్లయ్య ఇంజినీరింగ్ ఢ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... శిక్షణలో బోధించిన ప్రతి అంశాన్ని స్పష్టంగా అర్థం చేసుకొని, ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు ఎంత ప్రాధాన్యం ఉంటుందో, అదే స్థాయిలో జనగణన ప్రక్రియకు కూడా ప్రాముఖ్యత ఉందని, సంబంధిత అధికారులు పూర్తి శ్రద్ధతో పనిచేయాలని తెలిపారు. ముందుగా హౌస్ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి ఇంటిని ఖచ్చితంగా గుర్తించి, ఎటువంటి పొరపాట్లు లేకుండా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ (హ్యాండ్స్ -ఆన్ ట్రైనింగ్) ద్వారా పొందిన అనుభవాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఫీల్డ్ ట్రైనర్స్‌గా ఉన్న ఉపాధ్యాయులు తమ కింద పనిచేసే ఎన్యూమరేటర్లకు సమగ్ర శిక్షణ అందించి, ఫీల్డ్ స్థాయిలో కచ్చితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇక నమోదు చేసిన ప్రతి వివరాన్ని పైస్థాయిలో రీ-చెక్ చేసే విధానం ఉంటుందని, అందువల్ల ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పూర్తి ఖచ్చితత్వంతో డేటా నమోదు చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, సెన్సెస్ అధికారి దీపక్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచులను ఘనంగా సన్మానించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి

పాణ్యం , మార్చి 26 (శ్రీచక్ర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సంక్షేమ,సుపరిపాలన అందించిన గడివేముల, పాణ్యం మండలాలకు చెందిన సర్పంచుల సేవలను ప్రశంసించి, సర్పంచులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి గురువారం ఘనంగా సత్కరించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే గ్రామ అభివృద్ధికి కృషిచేసిన ప్రతి సర్పంచ్ అభినందనీయులని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో గ్రామాభివృద్ధి దిశగా జరగడం మార్పులు సర్పంచుల కృషి వల్లనే సాధ్యమయ్యాయని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపినందుకు సర్పంచులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా పార్టీకి బలంగా నిలిచి ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. పదవులు ఉన్నా లేకపోయినా పార్టీ కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలి, పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటసాని రామభూపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల జడ్పిటిసి ఆర్ బి చంద్రశేఖర్ రెడ్డి, పాణ్యం మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి మరియు గడివేముల, పాణ్యం మండలాల నాయంకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పాము కాటుకు గురైన మహిళ...,

గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందిస్తున్న చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల.శ్రీనివాసులు...,



కోట : మార్చి 26 (శ్రీ చక్ర):కోట మండలం కేశవరం పంచాయతీ రాఘవాపురం గ్రామానికి చెందిన శ్రీరామ్ జ్యోతమ్మ బుధవారం పొలములో కూలి పనులు చేసుకుంటున్న సమయంలో పాముకాటుకు గురైంది.ఈ ఘటనలో ఆమెను గూడూరు ప్రవేటు ఆసుపత్రికి తరలించి డాక్టర్లు చికిత్స ను అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ ఆర్థిక సహాయంతో చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల శ్రీనివాసులు, తనయుడు మణికంఠ లు చేతుల మీదుగా పాముకాటుకు గురైన శ్రీరామ్.జ్యోతిమ్మకు ఐదువేల రూపాయలను అందించడం జరిగింది.అనంతరం చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల.శ్రీనివాసులు మాట్లాడుతూ పాముకాటుకు గురైన జ్యోతిమ్మ పూర్తిగా చికిత్స అందుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు.

## క్రిష్ సిటీ అభివృద్ధి పనులపై ఉమ్మడి తనిఖీ



కోట –మార్చి 26 (శ్రీ చక్ర): కోట మండలం కొత్తపట్నం పంచాయతీ సమీపంలో క్రిస్ సిటీ పనులు శరవేగంగా జరుగుతున్న విషయం తెలిసిందే.ఈ సందర్భంగా బుధవారం కోట మండలంలోని స్థానిక తహసిల్దార్ కటారి.జయ జయ రావు,రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో క్రిష్ సిటీ అభివృద్ధి పనులపై క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ క్రిష్ సిటీ 37,500 కోట్ల భారీ పెట్టుబడితో పదివేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో మూడు దశల్లో ఈ గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీని అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో ఆయా పనులను తాహాసిల్దార్ కే.జే జే రావు పరిశీలించారు.ఈక్రిష్‌సిటీ ద్వారా లక్షలాది ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారని అంచనా వేస్తున్నారు.చెన్నై– బెంగళూరు పారిశ్రామిక కారిడార్ లో భాగంగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో క్రిష్ సిటీ జోనల్ మేనేజర్ చంద్రశేఖర్,తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు, సర్వేయర్లు బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం,తదితరులు ఉన్నారు.

## కోర్టు బార్ అసోసియేషన్ నూతన కమిటీకి మల్చి చెంగయ్య శుభకాంక్షులు.



సూళ్లూరుపేట,మార్చి26(శ్రీచక్ర) బార్ అసోసియేషన్ సూళ్లూరుపేట కు కొత్తగా ఎన్నికైన కమిటీ కి మల్చి చెంగయ్య ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. పంట్రగం లక్మయ్య ప్రెసిడెంట్ గా,వైస్ ప్రెసిడెంట్ గా నత్తం శ్రీనివాసులు జనరల్ సెక్రటరీగా దర్మాప్రసాద్ రావు,జాయిట్ సెక్రటరీ గా చింతపూడి, మురళి, కోశాధికారిగా గా నల్లుభోనిన చిట్టిబాబు,బార్ అసోసియేషన్ మెంబెర్స్ సూళ్లూరుపేట కి నూతనంగా ఎన్నికైన సందర్భంగా శుభకాంక్షలు మరియు అభినందనలు తెలిపారు.సామాన్యులకు న్యాయస్థానంపై నమ్మకం కలిగించేలా సేవలు అందుతుందని ఆశించారు.

## వెంకటాయపాలెం పాఠశాలలో వినాయక, సరస్వతీదేవిల విగ్రహాలు ఆవిష్కరణ. దాతలకు నేతల చేతులు మీదుగా సత్కారం

రామచంద్రపురం, మార్చి 26( శ్రీచక్ర)రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం మెయిన్ గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు హైదరాబాద్ కు చెందిన దాతలు పత్తి నవికాంత్ , వెంకటలక్ష్మి దంపతులచే పాఠశాల ఆవరణలో వినాయకుడు, సరస్వతీ దేవిల మందిర నిర్మాణము, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు గురువారం ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి , ఎంపీటీసీ సభ్యురాలు కనితి వెంకటేశ్వరి రాంబాబు , మండల విద్యాశాఖ అధికారులు ఎం .శ్రీనివాస్, వి.నాగేశ్వరి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.. వీరభద్ర రావు,సిబ్బందిఎస్.ఎం. సి.సభ్యులు ,హైనక్కాల్‌సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దాతలకు గ్రామ సర్పంచ్ సతీష్ కుమారి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వరీ రాంబాబు , సిబ్బంది గ్రామస్తులు చేతులు మీదుగా చిరు సత్కారం చేసారు.





## టిడ్కో గృహాలను ప్రారంభోత్సవనీ చేయనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. పర్యటన ఏర్పాట్లను ఎస్పీ సుబ్బరాయుడు తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పట్టిష్టంగా ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి,మార్చి 26(శ్రీచక్ర) : మార్చి 30న నాయుడుపేట పుదూరు గ్రామం నందు టిడ్కో గృహాలను ప్రారంభోత్సవనీ చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం సాయంత్రం నాయుడుపేటలోని పుదూరు గ్రామం వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను జిల్లా ఎస్.పి ఎల్.సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, అడిషనల్ ఎస్.పి రవిమనోహారాచారి, నాయుడుపేట డి.ఎస్.పి చెంచు బాబు, సూళ్లూరు పేట ఆర్.డి. ఓ దేవేంద్ర రెడ్డి లతోకలిసి ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను, పారిశుధ్యం, మొక్కలు నాటడం, మౌలిక సదుపాయాల వంటి ఏర్పాట్లను పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మార్చి 30 వ నాయుడుపేట మండలం పుదూరు గ్రామం నందు టిడ్కో గృహాలను ప్రారంభోత్సవనీ, గృహప్రవేశం చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించు అన్ని ప్రదేశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి పనులను పూర్తి చేయాలన్నారు.ముఖ్యమంత్రి ప్రారంభించనున్న గృహాలన్నిటికీ త్రాగునీరు, మరుగుదొడ్లు,విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట హౌసింగ్ పి.డి శ్రీనివాసరావు,తహసీల్దార్ రాజేంద్ర ,మున్సిపల్ కమిషనర్ ఫజల్ ఉల్ల,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

టిడ్కో గృహాలను ప్రారంభోత్సవనీ చేయనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. పర్యటన ఏర్పాట్లను ఎస్పీ సుబ్బరాయుడు తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పట్టిష్టంగా ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి,మార్చి 26(శ్రీచక్ర) : మార్చి 30న నాయుడుపేట పుదూరు గ్రామం నందు టిడ్కో గృహాలను ప్రారంభోత్సవనీ చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం సాయంత్రం నాయుడుపేటలోని పుదూరు గ్రామం వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను జిల్లా ఎస్.పి ఎల్.సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, అడిషనల్ ఎస్.పి రవిమనోహారాచారి, నాయుడుపేట డి.ఎస్.పి చెంచు బాబు, సూళ్లూరు పేట ఆర్.డి. ఓ దేవేంద్ర రెడ్డి లతోకలిసి ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను, పారిశుధ్యం, మొక్కలు నాటడం, మౌలిక సదుపాయాల వంటి ఏర్పాట్లను పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మార్చి 30 వ నాయుడుపేట మండలం పుదూరు గ్రామం నందు టిడ్కో గృహాలను ప్రారంభోత్సవనీ, గృహప్రవేశం చేయనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించు అన్ని ప్రదేశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి పనులను పూర్తి చేయాలన్నారు.ముఖ్యమంత్రి ప్రారంభించనున్న గృహాలన్నిటికీ త్రాగునీరు, మరుగుదొడ్లు,విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట హౌసింగ్ పి.డి శ్రీనివాసరావు,తహసీల్దార్ రాజేంద్ర ,మున్సిపల్ కమిషనర్ ఫజల్ ఉల్ల,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం లో గ్రామీణ రోడ్లకు మహర్దశ కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం



వరదయ్యపాలెం మార్చ్ 26(శ్రీ చక్ర) బి.ఎన్ కండ్రిగ సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలంబీటీ రోడ్డు నిర్మాణానికి రూ.75 లక్షలు మంజూరు,మండలంలోని సర్పంచ్ లకు ఎమ్మెల్యే ఘన సన్మానంవిబి జీ రామ్ జీ పై అవగాహనప్రభుత్వ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యేకూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ కలుగుతోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.గురువారం ఉదయం బుచ్చి నాయుడు కండ్రిగ కు ఎమ్మెల్యే చేరుకొని ఉపాధి హామీ పథకం పల్లె పండుగ 2.0 ద్వారా నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డు ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సర్పంచ్ ల సన్మాన సభలో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొని మండలంలోని సర్పంచ్ లను ఘనంగా సత్కరించారు. అనంతరం ఉపాధి హామీ పథకాన్ని విబి జీ రామ్ జీ గా మార్పు చేయడం పై ప్రజ లకు అవగాహన కల్పించారు. విబి జీ రామ్ జీ పోస్టర్ లను ఎమ్మెల్యే ఆదిమూలం ఆవిష్కరిం చారు .అనంతరం కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటి పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.తదుపరి బి. ఎన్ కండ్రిగ లో నిర్మించనున్న బీటీ రోడ్డు ను ఎమ్మెల్యే పరిశీలిం చారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.75 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం పై మహిళలు పూల వర్షం కురిపిస్తూ.. మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా భావిస్తూ పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.తనకు ఎన్ని కుట్రలు, అవాంతరాలు ఎదురైనా తగ్గకుండా పని చేస్తానని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు అభిమానులు పాల్గొన్నారు.




## మహాజన సభకు కాజులూరు నుండి తరలివెళ్లిన సొసైటీల అధ్యక్షులు.




కాజులూరుమార్చి26( శ్రీచక్ర)డి సి సి బి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహకార బ్యాంక్, కాకినాడలో నిర్వహించిన 131 వ మహాజన సభ కు కాజులూరు మండలపరిదిలో గల పలువురు సొసైటీ అధ్యక్షులు హాజరయ్యారు.ఈమేరకు కార్యక్రమం కాకినాడ జి. కన్వెన్షన్ ఫంక్షన్ లో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇటివల నూతన సొసైటీ అధ్యక్షులు అందరికి మొట్టమొదటి మహాజన సభ నిర్వహించనున్నట్టు కొలంక సొసైటి అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడు పేర్కొన్నారు.సభలో సొసైటీ బలోపేతానికి విషయాల మీద చర్చించడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాజులూరు మండలానికి చెందిన సొసైటీ అధ్యక్షులు అందరూ పాల్గొన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కోలంక సొసైటీ అధ్యక్షుడు బొండా వెంకట నరసింహ నాయుడు, కాజులూరు సొసైటీ అధ్యక్షులు యళ్ళ వెంకటరమణ, మంజేరు సొసైటీ అధ్యక్షులు గండి ధనరాజు, జగనధగిరి సొసైటి అధ్యక్షులు కొండమూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు..

## సొసైటీ అభివృద్ధికి సహకరించాలి: కొండమూరి



కాజులూరు, మార్చి 26 (శ్రీచక్ర)సొసైటీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని జగన్నాదగిరి సొసైటీ అధ్యక్షులు కొండమూరి సత్యనారాయణ పేర్కొన్నారు.ఈమేరకు గురువారం కాజులూరు మండలం జగన్నాదగిరి సొసైటీలో మహాజన సభ నిర్వహించారు.ఈసంధర్బంగా సొసైటీ అధ్యక్షులు కొండమూరి సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు సకాలంలో బాకీలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు.అలాగే రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు సకాలంలో అందించాలన్నారు.ఈకార్యక్రమంలో సొసైటీ సిఇవో కొండమూరి వెంకట నరేష్,పర్సన్స్ వీరబోయిన వెంకట్రావు,నల్లా శ్రీవసంత హరిణి, రైతులు గొల్లపల్లి సింహంద్రిరావు, కొటికలపూడి విర్రాజు, కాజులూటి శ్రీరామకృష్ణ, కాకర్లపూడి సత్యన్నారాయణరాజు , నల్లాపల్లంజు, గొల్లపల్లి ఈశ్వరరావు, పోతుల వెంకన్న, చొల్లంగి ధనరాజు, గుత్తుల రామరావు , సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## అంగ వైకల్యాన్ని జయించిన సింహాద్రి శృతి.



రామచంద్రపురం, మార్చి 26( శ్రీచక్ర) కాజులూరు మండలం పెనుమళ్ళ గ్రామానికి చెందిన భవిత కేంద్రం దివ్యాంగ క్రీడాకారిణి సింహాద్రి శృతి 8వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ?2026 పోటీలలో ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించిన సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆమెను అభినందించి రూ. 4 వేలు నగదు బహుమతి అందజేశారు. నెల్లూరులోని ఏ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో 2026 జనవరి 27న నిర్వహించిన రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీలలో సింహాద్రి శృతి టి/ఎఫ్?20 విభాగంలో మహిళల షాట్‌పుట్ పోటీలో తృతీయ స్థానం (3.94 మీటర్లు), 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం (2:07.2 సెకండ్లు) సాధించి ప్రతిభ చాటి జిల్లాకు రాష్ట్రస్థాయిలో కీర్తి ప్రతిష్టలు అందించింది. అదేవిధంగా ఇతర విభాగాల్లో కూడా పాల్గొని ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ దివ్యాంగులు క్రీడల్లో రాణించడం ఎంతో గర్వకారణమని, సింహాద్రి శృతి వంటి క్రీడా కారిణులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ భవిత సెంటర్లకు ఫిజియోథెరపీ పరికరాలు, వినికిడి యంత్రాలు, ట్రై సైకిల్ అందజేసినట్లు గుర్తు చేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిత కేంద్రంలో చదువుకుంటున్న దివ్యాంగ, మానసిక విద్యార్థులకు పలుమార్లు ఆర్థిక సహాయం అందించామన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో సింహాద్రి శృతి కి మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. శృతికి శిక్షణ ఇచ్చిన కోచ్ జయప్రకాశ్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీమద్రామాయణం లోని సీతారామ చంద్రుల వైభవం తిరుపతి నిత్యముక్త ప్రభువు దాసు వారిచే ప్రవచనం

మార్కాపురం మార్చి 26 (శ్రీ చక్రమార్కాపురం జిల్లా పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు సమాచారమశ్రీరామనవమి పర్వదినం .సందర్భంగా.శ్రీమద్రామాయణంలోని శ్రీ సీతారామ చంద్రుల వైభవం గురించి శ్రీమాన్ నిత్యముక్త ప్రభుదాసు తిరుపతి వారీ ప్రవచనము మార్కాపురంలో 27వ తేదీ శుక్రవారం శ్రీ సీతారామస్వామి దేవస్థానం విజయ టాకీస్ రోడ్డు గాంధీ బజారు నందు రాత్రి 7 గంటలకు కలదు. 28 /తేదీ అమ్మవారి శాల మెయిన్ బజార్ మార్కాపురం యందు సాయంత్రం ఏడు గంటలకు ప్రవచనము కలదు.ˇ స్వామి మహారాజు వ్యాసపూజ శ్రీమాన్ నిత్తముక్త ప్రభుదాసు తిరుపతి భక్త బృందం చే జరుగును. ప్రతిరోజు హరినామ సంకీర్తన జరుగును. కాబట్టి భక్తులందరూ విచ్చేసి శ్రీమద్రామాయణం విని శ్రీరామచంద్రుల కృపకు పాత్రులు కావలసిందిగా కోరుచున్నాము. కార్యక్రమం అనంతరం భక్తుల అందరికీ కూడా భోజన ప్రసాదము ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో. నిర్వాణ ఇస్కాన్ భక్త బృందం వారిచే జరుగును

# శ్రీ కృష్ణ సాయికి చంద్రమోహన్ స్మారక విద్యారత్న పురస్కారం

## ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం



రామచంద్రపురం, మార్చి 26( శ్రీచక్ర)విద్యారంగంలో 30 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ అనుభవంతో ప్రదానంగా సైన్స్ ప్రచారం,శాస్త్రీయ విద్యకు చేస్తున్న కృషికి గాను హైదరాబాద్ చెందిన వసుంధర విజ్ఞాన వికాస మండలి తనను బి. చంద్రమోహన్ స్మారక విద్యా రత్న పురస్కారాన్ని, హైదరాబాద్ రవీంద్ర భారతి లో అందుకున్నట్టు రేవతి సైన్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కె. శ్రీకృష్ణ సాయి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ జిల్లా విద్య శిక్షణ సంస్థ డైట్ బొమ్మూరు నందు భౌతిక శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. శ్రీకృష్ణ సాయి అవార్డుకు ఎంపికైనందుకు రామానుజను గణిత అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కె వి వి సత్యనారాయణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ సి స్టాలిన్, మోడరన్ విద్యాసంస్థల అధినేత జివి రావు తదితరులు అభినందించారు.

## ఆంధ్ర తెలంగాణ సరిహద్దు చెక్పోస్ట్ ను సందర్శించిన (డి.ఎస్.పి .ఎం .వెంకటేశ్వరరావు)




జీలుగుమిల్లి మార్చి 26 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా ఎస్పీ. కె. ప్రశాంత్ కిషోర్ ఆదేశాల ప్రకారం బుధవారం అంతర్రాష్ట్ర సరిహద్దు గుండా అక్రమ రవాణాను అరికట్టేందుకు డిఎస్పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తాటాకుల గూడెం జీలుగుమిల్లి చెక్పోస్ట్ ను సందర్శించి క్షేత్ర స్థాయి తనిఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అక్రమ ఇసుక. మద్యం .గంజాయి .నిషేధిత వస్తువుల రవాణా జరగకుండా సిబ్బంది ని అప్రమత్తతో ఉండాలని సూచించారు .ఈ కార్యక్రమంలో జీ లుగుమిల్లి సీఐ వెంకటేశ్వరరావు. ఎస్సై క్రాంతి కుమార్. బుట్టాయిగూడెం ఎస్ఐ దుర్గా నాగేశ్వరరావు. టీ నర్సాపురం ఎస్ఐ .జయ బాబు. మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే జంకెప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా వెంటనే ప్రకటించాలి



మార్కాపురం మార్చి 25 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా రాయవరం పలకల క్వారీల.సమీపంలో తెల్ల వారు.జామున.జరిగిన. బస్సు .ప్రమాదంపై మార్కాపురం మాజీ శాసనసభ్యులు వైసిపి నెల్లూరు జిల్లా పార్లమెంట్ పరిశీలకులుజంకె వెంకట రెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్–ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.. మృతుల కుటుంబ సభ్యులకు.ప్రగాఢ.సానుభూతి.తెలియజేసారు. మృతులఆత్మలకు శాంతి. కలగాలని.భగవంతుని. ప్రార్ధించారు.. అనంతరం .క్షతగాత్రులు.త్వరగా. కోలుకోవాలని.ఆకాంక్షించారు.బాధితు కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని,ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు

## ఘోర ప్రమాదంపైగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు.

మార్కాపురం మార్చ్ 25 ( శ్రీ చక్ర)మార్కాపురం పలకల క్వారీలు సమీపంలోని. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు - టిప్పర్ ఢీ కొన్న ప్రమాదంలో కొంత మంది నజీవ దహనం కావడం పట్ల గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి మార్కాపురం ఇంచార్జి అన్నా రాంబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.సమాచారం తెలియగానే హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని.బాధితులను.పరామర్శించారు. మృతుల గురించి ఆయన వాకబు చేసి,వారి బంధువులకు సమాచారం అందించడంపై ఆరా తీశారు.ప్రమాద ఘటనపై విచారణ పూర్తి స్థాయిలో జరిపించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం .మృతు ల .కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు



# లివర్ సమస్య బాధితునికి డిఎన్ఎఫ్ ఆర్థిక సహాయం

**బాధితునికి మూడు నెలలు పాటు రేషన్ సరఫరా**
**రూ 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం**
**నాగేంద్ర తల్లి బందనపూడి సర్పంచ్ తిరుమల వేణి చేతులు మీదుగా అందజేత**
**ఆపన్నులకు నేనున్నా అంటూ డిఎన్ఎఫ్ భరోసా**
**సామాజిక సేవలో విస్తరిస్తున్న నాగేంద్ర దాతృత్వం**







కాజులూరు, మార్చి 26( శ్రీచక్ర)మానవత్వానికి నిదర్శనంగా ఆపన్నులకు నేనున్నాను అంటూ సామాజిక సేవలో జనసేన యువనేత, డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు, బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు (ఎన్నారై)తన ఉదారత దాతృత్వంలో తనకుతానే సాటి అన్నరీతిలో ముందుకు వెళుతూ నియోజకవర్గంలో పలువురు అభినందనలు ప్రశంసలు అందుకుంటున్నారు.ఇప్పటికే నాగేంద్ర పలు సందర్భాల్లో విద్య, వైద్యం, గృహ నిర్మాణ, అనారోగ్యం బాధితులకు సహాయం, దేవాలయాలు నిర్మాణానికి తనవంతుగా ఆర్థిక సహాయం సేవాకార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు సాగడమే ప్రధాన ఎజెండాగా ఎంచుకున్న నాగేంద్ర మరో అడుగు ముందుకు వేసి తాజాగా కాజులూరు మండలం దుగ్గుదుర్రు గ్రామంలో లివర్ సమస్యతో బాధపడుతున్న పైడికొండల బాల మురళి కృష్ణకు తాను స్థాపించిన దేగల నాగేంద్ర ఫౌండేషన్ (డిఎన్ఎఫ్) ద్వారా ?25, వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అంతటితో ఆగకుండా ఆ వ్యక్తి కోలుకునే వరకు 3 నెలల పాటు రేషన్ కూడా అందిస్తామని మాటిచ్చి, ఆ మాటను నిలబెట్టుకుంటూ నాగేంద్ర తల్లి బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ చేతుల మీదుగా నిత్యావసర సరుకులు అందజేశారు.సామాజిక భాద్రతగా నిస్వార్థసేవా కార్యక్రమాలు చేసుకుంటూ నిరంతరం ముందుకు సాగుతున్న నాగేంద్ర సమాజంలో పలువురుకి ఆదర్శనీయులుగా కొనియాడుతూ పలువురు ప్రశంసలు అందుకుంటున్నారనడంలో సందేహం ఎంతమాత్రం లేదు.సమాజంలో కేవలం డబ్బుకు ప్రాధాన్యత ఇచ్చే ఈరోజుల్లో తాను సంపాదించిన దానిలో తనవంతుగా కొంతమేర సేవాకార్యక్రమాలకు వినియోగిస్తూ మనసున్న మనిషిగా నాగేంద్ర మరోసారి నిరూపించుకున్నారు. నాగేంద్ర సేవలు మరెంతో మందికి ప్రేరణగా నిలిచి రానున్న రోజుల్లో తన డిఎన్ఎఫ్ సంస్థ ద్వారా మరిన్ని ప్రజోపకార సేవా కార్యక్రమాలు చేయాలని నాగేంద్ర అభిమానులు, నియోజవర్గ ప్రజలు ఆశిస్తున్నారు

# కాజులూరు వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ బృందానికి అధికారులు ప్రశంసలు

**ప్రజాప్రతినిధులు అభినందనలు.చట్టబద్ధతకే గుర్తింపు: తాహసిల్దార్ ఠాగూర్**
**ప్రజా సమస్యలు చేరవేయడంలో జర్నలిజందే కీలకపాత్ర**
**: ఎంపిడివో సమాజానికి దిక్సూచి జర్నలిజం :ఎస్సై మోహన్ కుమార్**





కాజులూరు, మార్చి 26( శ్రీచక్ర)యూనియన్ ప్రారంభంలోనే సామాజిక బాధ్యతగా సేవలో కాజులూరు మండలంలో వర్కింగ్ జర్నలిస్టులు పదవతరగతి విద్యార్థులకు రవాణా సౌకర్యానికి దాత సహకారంతో తగిన ఏర్పాట్లు చేసినందు ఆయా గ్రామాల ప్రజలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం వారు అనుసరించిన సేవా దృక్పథానికి అధికారులతో పాటు ప్రజాప్రతినిధుల నుండి ప్రశంసలు లభించాయి. దీంతో కాజులూరు మండల వర్కింగ్ జర్నలిస్టులు సామాజిక సేవలో తమ తొలి ప్రయత్నంలోనే తాము తలపెట్టిన సంకల్పాని ప్రజల మన్ననలు పొందారు. ఈమేరకు కాజులూరు తాహసిల్దార్ జి. రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో జె. రాంబాబు, గొల్లపాలెం ఎస్సై ఎం .మోహన్ కుమార్ ,వెలుగు ఏపీఎం రాము, మండల విద్యాశాఖ అధికారులు డేవిడ్, జాన్ లను మండల వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ ఠాగూర్ మాట్లాడుతూ చట్టబద్ధత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పాటు మండలంలో శుభపరిణామం గా భావించి ఐక్యతతో మెలగాలని సూచించి అభినందించారు. జర్నలిస్టులు నిబద్ధతతో వాస్తవాలను ప్రజలకు చేరవేసే విధంగా రాజకీయలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. సమాజంలో "జర్నలిజం అనేది నాలుగో స్థంభం"గా విశేష ప్రాముఖ్యత కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. వార్తలను కచ్చితత్వంతో అందించడం ఎంతో బాధ్యతా యుతమైన పని అని జర్నలిజం కత్తి మీద సాము లాంటిదని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో జె. రాంబాబు పాత్రికేయులను అభినందిస్తూ, జర్నలిస్టులు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా కీలక పాత్ర పోషించే సామాజిక బాధ్యత గల ప్రతినిధులని ఆ బాధ్యతలను ప్రలోభాలకు గురి కాకుండా కచ్చితత్వంతో నెరవేర్చాలని సూచించారు. సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని ప్రజలకు చేరవేయడంలో మీ కృషి అభినందనీయమని, నూతనంగా ఏర్పాటైన అసోసియేషన్ కు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఎంపిడివో హామీఇచ్చారు. సమాజంలో జర్నలిజం అనేది దిక్సూచి అలాంటిదని అలాంటి జర్నలిజంలో మీపాత్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజంలో ప్రజా వ్యతిరేక విధానాలను వెలికి తీయడంలో మీ పాత్ర ఎంతో కీలకమైనదని గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ అన్నారు. కాజులూరు మండల వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ బృందం మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా నూతనంగా ఏర్పడిన అసోసియేషన్ బృందానికి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిజం పాత్ర అత్యంత ప్రాముఖ్యత కలిగినదని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రభుత్వానికి మరియు పోలీసు శాఖకు సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తారని ఆయన అన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా ముందుగాస్పందించేది పాత్రికేయులేనని ఆయన గుర్తు చేశారు.పోలీసులు మరియు జర్నలిస్టుల మధ్య మంచి అనుబంధం ఉండడం వల్ల ప్రజలకు మరింత సేవ చేయగలమని ఆయన సభ వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ విధుల్లో నిబద్ధతతో పనిచేస్తారని, కొన్ని సందర్భాల్లో పోలీసుల కంటే ముందుగానే వారికి సమాచారం అందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. జర్నలిస్టులు చేస్తున్న సేవలకు పోలీసు శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఎస్సై భరోసా ఇచ్చారు. త్వరలో జిల్లా ఎస్పీ సమక్షంలో కాజులూరు మండల జర్నలిస్టులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రజలకు ఉపయోగపడే సమాచారం, ఫ్రెండ్లీ పోలీసింగ్ అంశాలపై చర్చ నిర్వహిస్తామని ఎస్సై మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఏపీఎం రాము కూడా జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంఈఓలు డేవిడ్ , జాన్ లు యూనియన్ బృంద సభ్యులను అభినందించారు. మండలంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో రవాణా సౌకర్యం కల్పించడంలో చూపిన చొరవను తాము మునుపెన్నడూ చూడలేదని ఈ విషయంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసినట్లు వీరు తెలియజేశారు. జనసేన యువనేత , (డిఎన్ఎఫ్) దేగల నాగేంద్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేగల నాగేంద్ర సహకారంతో ఆటో సౌకర్యం ఏర్పాటు చేయడం సామాజిక బాధ్యతకు నిదర్శనమని ఈసంధర్భంగా ఎంఈఓలు డేవిడ్ , జాన్ లు ప్రశంసించారు. ఇదే సందర్భంగా మండల కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరైన జెడ్పీటీసీ, ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వెలుగు యానిమేటర్లు తదితరులు కూడా పాత్రికేయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో (రి.నెం:101/2026) గౌరవ అధ్యక్షులు దేవ్ మహేశ్వరరావు, గవర్నింగ్ బాడీ సభ్యులు రెహమాన్, కేసన గంగరాజు,అధ్యక్షులు వీరవల్లి గణపతి, ప్రధాన కార్యదర్శి దడాల ఏడుకొండలు, వైస్ ప్రెసిడెంట్ అనుసూరి శ్రీనివాస్, ట్రెజరర్ కేసన గంగరాజు, జాయింట్ సెక్రెటరీ తోట శివకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు అత్తిలి వెంకటరమణ, పోతుల సత్యకిషోర్, అదేవిదంగా పి.చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాయవరం బస్ ప్రమాదంలో సజీవ దహనమైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**రాష్ట్ర హోంమంత్రికి, రవాణా శాఖ మంత్రి కి విజ్ఞాపన పత్రం అందజేసిన షేక్ సైదా**


మార్కాపురం మార్చి 26 (శ్రీ చక్ర)మార్కాపురం నూతన జిల్లా కేంద్రం మార్కాపురం పట్టణానికి కూత వేటు దూరంలో రాయవరం గ్రామంలో నూతన మెడికల్ కళాశాల నిర్మాణ ప్రాంతంలో ఈరోజు తెల్లవారుజామున ప్రైవేట్ ట్రావెల్ బస్, కంకర లోడ్ టిప్పర్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలోబస్సు పూర్తిగా దహనం కావడంతో బస్సులో ప్రయాణిస్తున్న దాదాపు 13 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఈ ఘటన తెలిసిన వెంటనే కాంగ్రెస్ నాయకులతో కలిసి దుర్ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించడంతో పాటు, మృత్యువాత పడ్డ కుటుంబ సభ్యులను కలిసి సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా.కాంగ్రెస్.పార్టీ.అధ్యక్షులు.షేక్.సైదా.పాత్రికేయులతో. మాట్లాడుతూ .కనిగిరి ,మార్కాపురం .నియోజకవర్గాలకు చెందిన వలస కూలీలు తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కోసం వెళ్లి రేపు తమ తమ గ్రామాల్లో జరిగే శ్రీరానామ నవమి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఎంతో సంతోషంతో కుటుంబ సభ్యులతో కలిసి గ్రామాలకు తిరిగి వస్తుండగా ఇలాంటి ఘటన జరగటం బాధాకరమని ఆయన అన్నారు ఆ కుటుంబాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానవతా దృక్పథంతో ఆదుకోవాలని సైదా కోరారు. ఫిట్నెస్ లేని బస్సులను నడిపిన హరికృష్ణ ట్రావెల్స్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని, రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ తో కుమ్మక్కై రోడ్డు నిర్మాణం వంకలు ,టింకరలతో నిర్మించడానికి కారకులైన ఆర్ అండ్ బి అధికారులపై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .రాష్ట్ర హోం మంత్రి, రవాణా శాఖ మంత్రి కి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నేతలు×ప్రమాదంలో సజీవ దహనమైన 13 కుటుంబాలకు ఒక కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, క్షతగాత్రులకు ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, ఉన్నత వైద్య సౌకర్యాలు కల్పించాలని, హరికృష్ణ ట్రావెల్స్ బస్ పర్మిషన్ రద్దు చేయాలని, ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఈరోజు మార్కాపూర్ పట్నానికి విచ్చేసిన రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి లకు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కేకేసి చైర్మన్, దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కనిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు లకు తిరిగినేని వెంకట నరసయ్య,మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్ హోలీ, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, ఇమ్రాన్, అబ్దుల్లా, ఖాసీం ,అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు

## రాయవరం రోడ్డు ప్రమాదం 13 మంది మృతి పట్లగ్భ్రాంతి వ్యక్తం చేసిన హోం మినిస్టర్ మరియు రవాణా శాఖ మంత్రి

వంగలపూడి అనితతోమార్కాపురం మార్చి 25 (శ్రీ చక్ర)మార్కాపురం రాయవరం వద్ద జరిగిన ట్రావెల్స్ బస్సు టిప్పర్ భయానక రోడ్డు ప్రమాదంలో 13 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని .రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితతో, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి ఎలక్షన్ బాబుకలిసి ఘటనపై స్పందించిన ఆయన టిప్పర్ ? ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఈ ప్రమాదం ఎంతో బాధాకరమని, ఈ ఘటన బాధిత కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపిందని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం మార్కాపురం జిల్లా ఏరియా ఆసుపత్రికి వెళ్లిన మంత్రులు గాయపడిన వారిని పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 13 మంది కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని× హామీ ఇచ్చారు. ప్రమాదానికి గల కారణాలను జిల్లా అధికారులను అడిగి తెలుసుకున్నారు.



# వీటిని తింటే మీ లివర్ పాడైపోతుంది... జాగ్రత్త!



మానవ శరీరంలో కాలేయం అత్యంత ముఖ్యమైన అవయవం. కాలేయం మన శరీరంలో టాక్సిన్స్ ను బయటకు పంపించడంలో, జీర్ణక్రియకు తోడ్పడటం లో కీలక భూమిక పోషిస్తుంది.అటువంటి కాలేయం ఆరోగ్యంగా ఉంటే మనం కొంతమేర ఆరోగ్యవంతులుగా ఉన్నట్టే. కాలేయానికి కొన్ని ఆహారాలు ప్రమాదకరం. మనకు తెలియకుండానే కొన్ని రకాల ఆహారాలు తినడం వల్ల కాలేయం దెబ్బతింటుంది. ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. కాలేయం ఆరోగ్యం కోసం ఇవి తినకండి కాలేయం ప్రమాదం బారిన పడకుండా ఉండాలంటే ఏమి తినకూడదో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. కాలేయం ప్రమాదం బారిన పడకుండా ఉండాలంటే కృత్రిమ స్వీటెనర్లు తినకూడదు. ఫ్రెంచ్ ఫ్రైస్, ఫ్రైడ్ చికెన్ వంటి నూనెలో వేయించిన పదార్థాలను తినకుండా ఉంటేనే మంచిది. కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే ఫాస్ట్ ఫుడ్స్ జోలికి వెళ్ళకూడదు. అంతే కాదు గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉన్న పదార్థాలను తినకుండా ఉండాలి. కాలేయంపై ప్రతికూల ప్రభావాలు చూపించే ఆహారాలు ఇవే ఫ్రక్టోజ్ ఎక్కువగా ఉండే ఫుడ్ లు కాలేయం పైన ప్రతికూలమైన ప్రభావాన్ని చూపిస్తాయి. ఇవి కాలేయంలో కొవ్వు పేరుకు పోవడానికి కారణమవుతాయి. ఇక కాలేయం ఆరోగ్యంగా ఉండాలని భావించేవారు రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మీట్ తినకుండా ఉండాలి. స్నాక్స్, సోడాలు, కూల్ డ్రింక్స్, కచప్ వంటి వాటికి దూరంగా ఉండాలి. ఇవి కాలేయంలో కొవ్వు పేరుకు పోవడానికి కారణమవుతాయి. ఇవి తింటే కాలేయం పాడవుతుంది కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే నెయ్యి, వెన్న, అధిక కొవ్వు ఉన్న పాల ఉత్పత్తులు వంటి వాటికి దూరంగా ఉండాలి. వీటి వల్ల కూడా కొవ్వు పెరుగుతుంది. ఇది సిరోసిస్ వ్యాధికి దారితీస్తుంది. లివర్ ఆరోగ్యం కోసం పచ్చి మాంసాన్ని తినకుండా ఉండాలి. తక్కువ వండిన మాంసాన్ని కూడా తినకుండా ఉంటేనే మంచిది. కూరగాయలను పచ్చిగా తినటం కూడా కాలేయం పైన అదనపు భారానికి కారణమవుతుంది.కీలకమైన వీటిని మర్చిపోయి ఉంటారు ఆల్కాహాల్ కన్నా ఈ ఆహారాలే కాలేయానికి డేంజర్ కూరగాయలను, ఆకుకూరలను సరిగా కడగకుండా తినడం కూడా లివర్ ఇన్ఫెక్షన్ కు దారితీస్తుంది. ఇక ఆల్కహాల్ తీసుకోవడం లివర్ ను పాడు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆల్కహాల్ కంటే పైన పేర్కొన్న ఆహారాలు మరింత డేంజర్. లివర్ ఆరోగ్యంగా ఉండాలని భావించే వారు వీటిని తినడం మానేయండి.

# డైట్, వ్యాయామం చేసినా బరువు తగ్గట్లేదా? కీలకమైన వీటిని మర్చిపోయి ఉంటారు

ఒబేసిటీ ఇప్పుడు ప్రతి ఒక్కరు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య. ఒబేసిటీతో సమాజంలో చాలామంది బాధపడుతున్నారు. ఇక ఒబేసిటీ కారణంగా వస్తున్న అనారోగ్య సమస్యలతో కష్టాలు పడుతున్నారు. బరువు తగ్గడం కోసం చాలామంది డైట్, వర్కౌట్లు తెగ చేస్తున్నారు. ఎటువంటి ఆహారం తింటే బరువు పెరగకుండా ఉంటాం? ఎటువంటి వర్కౌట్లు చేస్తే ఓవర్ వెయిట్ ను కంట్రోల్ చేస్తాం? వంటి అనేక అంశాల పైన ఫోకస్ చేస్తున్నారు. బరువు తగ్గాలని డైట్, వ్యాయామం చేసినా ఫలితం లేదా ? బరువు తగ్గడం కోసం క్యాలరీలు తక్కువగా ఉండే ఆహారాన్ని, ప్రోటీన్, ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాలను తింటున్నారు. ఇక ఈ ఫుడ్స్ తో డైట్ పాటిస్తూ బరువు తగ్గుతామని తెగ తాపత్రయ పడుతున్నారు. అంతేకాదు బరువు తగ్గడం కోసం రెగ్యులర్ గా శారీరక వ్యాయామాలు కూడా చేస్తున్నారు. అయినప్పటికీ చాలామంది బరువు మాత్రం తగ్గడం లేదు. బరువు తగ్గాలంటే ఇవి కీలకం ఇన్ని చేసిన బరువు ఎందుకు తగ్గడం లేదు అని ఆలోచించే వారికి, ఈ రెండు మాత్రమే కాదు మరికొన్ని అంశాలపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు వైద్య నిపుణులు. బరువు తగ్గాలనుకునే వారికి నిద్ర చాలా ముఖ్యమని, ప్రతిరోజు ఏడు గంటల నుంచి ఎనిమిది గంటల పాటు నిద్రపోయిన వారు ఆరోగ్యంగా ఉంటారని, బరువు తగ్గడానికి అవకాశం ఉందని చెబుతున్నారు. వెయిట్ లాస్ కావాలంటే ఇలా చెయ్యండి సరైన నిద్ర



లేకపోతే హార్మోన్ల అసమతుల్యత పెరిగి, బరువు తగ్గకపోగా పెరిగే రిస్కు ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇక వెయిట్ లాస్ కావాలనుకునేవారు మానసిక ఒత్తిడి నుండి కూడా బయట పడాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఒత్తిడి ఎక్కువగా ఉన్నవారికి ఆకలి పెరుగుతుంది. దీనివల్ల వారికి కొవ్వు పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే బరువు తగ్గాలి అనుకునేవారు ఒత్తిడి తగ్గేలా ధ్యానం, యోగ, బ్రీతింగ్ ఎక్సర్సైజులు చేయాలి. వీటిపై ఫోకస్ చేస్తే బరువు తగ్గుతారు ఇక బరువు తగ్గాలనుకునే వారు రోజు తగినంత మోతాదులో నీటిని తాగాలి. శరీరం డీహైడ్రేషన్ కాకుండా చూసుకోవాలి. ఆహారాన్ని వేగంగా కాకుండా నెమ్మదిగా నమిలి తినాలి. దీనివల్ల ఆహారం బాగా జీర్ణం అవుతుంది. తినే సమయాలలో వేరే విషయాల పైన దృష్టి పెట్టకూడదు. ఎంత తింటున్నామనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. వీటి మీద కూడా ఫోకస్ చేస్తే బరువు ఈజీగా తగ్గుతారు.

# సరిగ్గా నిద్ర పోవటం లేదా? అయితే మీకు ఈ రోగాలు గ్యారెంటీ!

ప్రస్తుత సమాజంలో విపరీతమైన పని ఒత్తిడి, సరైన జీవన శైలి లేకపోవడం, మంచి ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలతో జనాలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అలాంటి ఇబ్బందులలో ఇన్సోమ్నియా కూడా ఒకటి. ఇన్సోమ్నియా అంటే నిద్ర లేకపోవడం, సరిగ్గా నిద్ర పోలేక పోవడం. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నిద్ర చాలా అవసరం. నిద్ర సరిగా పోకపోతే అనేక అనారోగ్య సమస్యలు వచ్చి పడతాయి. సరిగ్గా నిద్ర పోకుంటే జరిగేదిదే ప్రతిరోజు ఏడు నుంచి ఎనిమిది గంటల పాటు తప్పనిసరిగా నిద్ర పోవాలి. తగినంత నిద్ర లేకపోతే శరీరంలో ఇన్సులిన్ పనిచేసే విధానం ప్రభావితం అవుతుంది. దీని వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంటుంది .ప్రతి ఒక్కరు కచ్చితంగా తగినంత నాణ్యమైన నిద్రపోకపోతే శరీరం ఎక్కువ ఒత్తిడిని ప్రేరేపించే హార్మోన్లు అయిన కార్టిసాల్ వంటి వాటిని ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. దీనివల్ల తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. హైబీపీ, గుండె జబ్బుల ప్రమాదం ఇది హైబీపీకి కారణమవుతుంది. రక్తపోటు పెరగడం వల్ల అది గుండెపైన ఒత్తిడిని కలిగిస్తుంది. సరిగ్గా నిద్రపోకపోవడం గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. స్ట్రోక్ అవకాశాలను కల్పిస్తుంది. సరైన నిద్ర లేకపోతే ముఖంపైన నల్లటి మచ్చలు, గీతలు, ముడతలు వంటివి కనబడతాయి. ఇవి మీ అందాన్ని తగ్గిస్తాయి. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు వచ్చేలా చేస్తాయి. సరిగా నిద్ర పోకపోతే దాని ప్రభావం జుట్టు పైన కూడా పడుతుంది. జుట్టు బాగా రాలిపోతుంది. నిద్ర లేకుంటే మెదడుపై ఒత్తిడి ప్రతి మనిషి నిద్రపోయే సమయంలోనే మెదడు తనను తాను రిపేర్ చేసుకుని మళ్లీ మరుసటి రోజుకి సక్రమంగా పనిచేసేలా చేస్తుంది. ఎవరైతే సరిగ్గా నిద్రపోవడం లేదో వారికి ఈ ప్రాసెస్ దెబ్బతింటుంది. దాంతో మెదడు సామర్థ్యం తగ్గుతుంది. ఫలితంగా చేసే పనిలో ప్రొడక్టివిటీ పోతుంది. నిద్రలేమి జీవక్రియను మందగించేలా చేస్తుంది. ఫలితంగా ఆకలి పెరుగుతుంది. ఇది బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. వదిలిపెట్టొద్ద నిద్రలేమితో ఊబకాయం, మానసిక సమస్యలు నిద్రలేమితో ఊబకాయ బాధితులుగా మారుతారు. నిద్రలేమి సమస్య వ్యాధినిరోధక శక్తిని తగ్గిస్తుంది. నిద్రలేమి ఆందోళన, నిరాశ మరియు మానసిక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. జ్ఞాపకశక్తిని నాశనం చేస్తుంది. ఏకాగ్రత లేకుండా చేస్తుంది.

# వేసవిలో వేడికి విరుగుడు.. ఉదయాన్నే ఇది తాగితే చాలు ఆరోగ్యం ఫుల్!

వేసవి వచ్చేసింది! మండుతున్న ఎండలు, ఉక్కపోత, పెరిగిన ఉష్ణోగ్రతలు మనల్ని నీరసపరుస్తాయి. ఈ సమయంలో శరీరాన్ని చల్లగా, ఉత్సాహంగా ఉంచడానికి మనం రకరకాల శీతల పానీయాలు, ఎనర్జీ డ్రింక్స్ ఆశ్రయిస్తాం. అయితే, వాటిలో చాలా వరకు చక్కెర, కృత్రిమ రంగులు, రసాయనాలతో నిండి ఉంటాయి. ఇవి తాత్కాలిక ఉపశమనం ఇచ్చినప్పటికీ, దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో మన సంప్రదాయ పానీయమైన 'రాగి జావ' ఒక అద్భుతమైన, సహజసిద్ధమైన ప్రత్యామ్నాయం. ముఖ్యంగా వేసవిలో ఉదయాన్నే ఖాళీ కడుపుతో రాగి జావ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. వేసవిలో ఉదయం రాగి జావ ఎందుకు అంత మంచిది? శరీరాన్ని చల్లబరుస్తుంది: వేసవిలో రాగి జావ తాగడం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనం ఇదే. రాగి సహజంగానే శరీరంలోని అధిక వేడిని గ్రహించి, చల్లదనాన్ని అందిస్తుంది. ఉదయాన్నే ఒక గ్లాసు రాగి జావ తాగితే, పగలంతా ఎండలో తిరిగినా శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది. ఇది ఒక సహజసిద్ధమైన కూలెంట్ లా పనిచేస్తూ, వడదెబ్బ తగలకుండా చూస్తుంది.' తక్షణ శక్తినిస్తుంది: ఉదయం నిద్ర లేవగానే శరీరం రోజంతా చురుగ్గా పనిచేయడానికి శక్తి అవసరం. రాగి జావలో సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి నెమ్మదిగా జీర్ణమై, క్రమంగా శక్తిని విడుదల చేస్తాయి.




దీనివల్ల ఉదయం తాగిన జావ మధ్యాహ్నం వరకు మిమ్మల్ని నీరసం దరి చేరకుండా చేస్తుంది. ఉదయాన్నే కాఫీ, టీ ల బదులు రాగి జావ తీసుకుంటే మంచి శక్తి లభిస్తుంది. । రాగిలో పీచు పదార్థం (డైటరీ ఫైబర్) అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. వేసవిలో ఆహార నియమాలు మారడం వల్ల కలిగే కడుపు సంబంధిత సమస్యలకు రాగి జావ ఒక మంచి పరిష్కారం. ఉదయాన్నే తాగడం వల్ల ప్రేగు కదలికలు సాఫీగా జరిగి, రోజంతా కడుపు తేలికగా ఉంటుంది. ఖీవఞనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "సరిగ్గా నిద్ర పోవటం లేదా? అయితే మీకు ఈ రోగాలు గ్యారెంటీ!" ఎముకలకు బలం : మనలో చాలా మంది క్యాల్షియం కోసం పాలపైనే ఆధారపడతారు. కానీ రాగిలో పాల కంటే కూడా క్యాల్షియం ఎక్కువగా ఉంటుందని మీకు తెలుసా? ఉదయాన్నే రాగి జావ తాగడం వల్ల శరీరానికి కావాల్సిన క్యాల్షియం పుష్కలంగా లభిస్తుంది. ఇది ఎముకలు, దంతాలు బలంగా తయారవడానికి సహాయపడుతుంది. పిల్లల ఎదుగుదలకు, వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల బలహీనతను నివారించడానికి రాగి జావ చాలా ముఖ్యం. బరువు తగ్గడానికి సహాయపడుతుంది : బరువు తగ్గాలనుకునే వారికి రాగి జావ ఒక ఆదర్శవంతమైన అల్పాహారం. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల కడుపు నిండిన భావన ఎక్కువసేపు ఉంటుంది. దీనివల్ల అతిగా తినడాన్ని నియంత్రించవచ్చు. అలాగే, ఇందులో కొవ్వు శాతం చాలా తక్కువ. మధుమేహానికి మేలు : రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అంటే, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతుంది. చక్కెర కలపకుండా ఉప్పు లేదా మజ్జిగతో రాగి జావ తాగడం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మేలు జరుగుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంచడానికి ఇది సహాయపడుతుంది.పోషకాల గని : రాగి క్యాల్షియంతో పాటు, ఇనుము, ప్రొటీన్లు, విటమిన్లు (ముఖ్యంగా ః విటమిన్లు), జింక్, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలకు కూడా గొప్ప మూలం. ఇది రక్తహీనతతో బాధపడేవారికి (ముఖ్యంగా మహిళలకు) చాలా ఉపయోగపడుతుంది. ఇది శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను అందించి, రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. తయారీ చాలా సులువు: రాగి జావ తయారు చేయడం చాలా సులువు. రాగి పిండిని నీటిలో ఉండలు లేకుండా కలిపి, స్టవ్ మీద పెట్టి చిక్కబడే వరకు మరిగించాలి. చల్లారిన తర్వాత దీనిని పాలు, మజ్జిగ లేదా నీటితో కలిపి తీసుకోవచ్చు. రుచికి కొద్దిగా ఉప్పు లేదా బెల్లం, యాలకుల పొడి చేర్చుకోవచ్చు. వేసవిలో ఉదయాన్నే రాగి జావ తాగడం వల్ల ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చు. ఇది కేవలం వేడి నుంచి ఉపశమనమే కాకుండా, శరీరానికి కావాల్సిన పోషకాలను అందించి, ఎన్నో ఆరోగ్య సమస్యలను దూరం చేస్తుంది. చౌకగా దొరికే, సులభంగా తయారు చేసుకునే ఈ సంప్రదాయ పానీయాన్ని మీ వేసవి దినచర్యలో భాగం చేసుకోండి. ఆరోగ్యకరమైన, చల్లని వేసవిని ఆస్వాదించండి!

# షుగర్ ఉన్నవారు నెయ్యి తింటున్నారా? అయితే ఒక్కసారి ఇవి తెలుసుకోండి.. లేకపోతే మీకే ఇబ్బంది!

మన భారతీయ వంటకాల్లో నెయ్యికి ప్రత్యేక స్థానం ఉంది. దాని రుచి, సువాసన చాలా మందికి ఇష్టం. అయితే, పెరుగుతున్న మధుమేహ సమస్యల నేపథ్యంలో, 'షుగర్ ఉన్నవారు నెయ్యి తినవచ్చా? ఇది వారికి మంచిదేనా?' అనే ప్రశ్న చాలా మంది మదిలో మెదులుతుంది. ఈ మధుమేహం అనేది లైఫ్‌లాంగ్ ఆరోగ్య సమస్య. ఈ వ్యాధి బాధితులు తమ ఆహారంలో ప్రతి పదార్థాన్ని జాగ్రత్తగా ఎంచుకోవాలి. మధుమేహం నియంత్రణలో ప్రధాన పాత్ర పోషించేది ఆహార నియమాలు. ఈ నేపథ్యంలో "నెయ్యి" అనే పదం వినిపించగానే చాలామందికి కలిగే మొదటి భావన – ఇది కొవ్వుగా ఉంటుందే, మధుమేహం ఉన్నవారికి కుదులే అని! నెయ్యి అంటేనే కొవ్వు ఉందని, అది చక్కెర వ్యాధిగ్రస్తులకు మంచిదేనా? అనే సందేహం సహజం. అయితే, తాజా పరిశోధనల ప్రకారం, పరిమిత మోతాదులో నెయ్యి తీసుకోవడం వలన మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. నెయ్యి అనేది వెన్న నుండి నీరు, పాలు ఘనపదార్థాలను తొలగించి తయారు చేసే స్వచ్ఛమైన కొవ్వు. ఇది దాదాపు 100% కొవ్వుతో కూడి ఉంటుంది. నెయ్యిలో ఉన్న పోషకాల మేలులు: నెయ్యిలో బ్యూటిరిక్ యాసిడ్ , విటమిన్ ం, ఇ, ఐ వంటి కొవ్వుల్లో కలిసే విటమిన్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్సులిన్ సున్నితతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతేకాక, నెయ్యిలో ఉండే మంచి కొవ్వులు శరీరానికి స్థిరమైన శక్తినిచ్చి, ఆకలిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఉపయోగపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు నెయ్యి ప్రయోజనాలు: రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రత్యక్ష ప్రభావం తక్కువగా ఉంటుంది. ఈ నెయ్యి పిండి పదార్థం కాదు. కాబట్టి ఇది నేరుగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. అంతే కాకుండా గ్లైసెమిక్ ఇండెక్స్‌ను తగ్గించడంలో సహాయం. ఆహారంలో నెయ్యిని చేర్చడం వల్ల మొత్తం ఆహారంలోని గ్లైసెమిక్ ఇండెక్స్ (ఉఎ) తగ్గుతుంది. అంటే, నెయ్యి కలిపి తిన్నప్పుడు ఆహారం నెమ్మదిగా జీర్ణమై, రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నెమ్మదిగా విడుదలయ్యేలా చేస్తుంది. ఇది




మధుమేహ వ్యాధిగ్రస్తులకు ముఖ్యమైనది.నెయ్యిలో మోనోఅన్‌శాచురేటెడ్ , శాచురేటెడ్ ఫ్యాట్స్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. మితంగా తీసుకుంటే, ఇవి శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. నెయ్యిలో ఉండే బుటిరిక్ యాసిడ్ వంటి కొవ్వు ఆమ్లాలు పేగుల ఆరోగ్యానికి మంచివి. నెయ్యిలో విటమిన్ ఎ, డి, ఇ, కె వంటి కొవ్వులో కరిగే విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఈ విటమిన్లు శరీరానికి అవసరం, రోగనిరోధక శక్తికి సహాయపడతాయి. కొవ్వులు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. నెయ్యి తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది, ఇది అతిగా తినడాన్ని, ముఖ్యంగా స్నాక్స్ లేదా అధిక కార్బోహైడ్రేట్ ఆహారాలు తీసుకోవడాన్ని నిరోధించడంలో సహాయపడుతుంది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు : నెయ్యిలో క్యాలరీలు, కొవ్వు శాతం చాలా ఎక్కువ. ఒక టీస్పూన్ నెయ్యిలో సుమారు 40–50 క్యాలరీలు ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా అధిక బరువుతో బాధపడుతుంటారు, ఇది వారి పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తుంది. అధిక నెయ్యి వినియోగం బరువు పెరగడానికి దారితీయవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. నెయ్యిలో శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉన్నప్పటికీ, మితంగా తీసుకుంటే అవి అంత హానికరం కాదని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే, ఇప్పటికే గుండె జబ్బులు లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు నెయ్యి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి మరియు వైద్య సలహా తీసుకోవాలి. ప్రతి ఒక్కరి శరీరం భిన్నంగా స్పందిస్తుంది. కొంతమందికి నెయ్యి తేలికగా జీర్ణం కావచ్చు, మరికొందరికి కాకపోవచ్చు. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు నెయ్యిని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. మితంగా, సరైన పద్ధతిలో తీసుకుంటే ఇది వారి ఆరోగ్యకరమైన ఆహారంలో భాగం కావచ్చు. రోజుకు ఒకటి లేదా రెండు టీస్పూన్లకు మించి తీసుకోవడం మంచిది కాదు. స్వచ్ఛమైన, కల్తీ లేని నాణ్యమైన నెయ్యిని ఎంచుకోండి. కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే పూరి, పరాఠా వంటి వాటితో కాకుండా, అన్నం లేదా చపాతీపై కొద్దిగా రాసుకోవడం వంటి పద్ధతుల్లో తీసుకోవడం మంచిది. రంగంలోకి 26 రాఫెల్-ఓ ఫైటర్ జెట్లు" నెయ్యి మధుమేహాన్ని నయం చేసే ఔషధం కాదు, అలాగని పూర్తిగా హానికరం కూడా కాదు.



# స్పోర్ట్స్ న్యూస్

## సంగక్కర రికార్డ్ బ్రేక్ చేసిన సౌతాఫ్రికా ప్లేయర్



స్పోర్ట్స్ డెస్క్: న్యూజిలాండ్‌తో జరిగిన ఐదో టీ20లో 33 పరుగుల తేడాతో సౌతాఫ్రికా విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ప్రొటీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లల్లో నాలుగు వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కివీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి కేవలం 154 పరుగులు మాత్రమే చేసింది. ఈ విజయంతో 3-2 తేడాతో సౌతాఫ్రికా సిరీస్‌ను కైవసం చేసుకుంది. బుధవారం జరిగిన ఈ ఐదో టీ20 మ్యాచ్‌లో ప్రొటీస్ ప్లేయర్ ఎస్తురూజెన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..నిన్న(బుధవారం) జరిగిన ఐదో టీ20లో ఎస్తురూజెన్ 33 బంతుల్లో 75 పరుగులు సాధించాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చినప్పటికీ ఎస్టర్‌హుయిజెన్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. ఈ క్రమంలో అంతర్జాతీయ టీ20లలో న్యూజిలాండ్‌పై అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన నాన్ ఓపెనింగ్ వికెట్ కీపర్, బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. శ్రీలంక దిగ్గజం కుమార్ సంగక్కర 2009లో నెలకొల్పిన రికార్డును ఎస్తురూజెన్ బ్రేక్ చేశాడు. 2009లో సంగక్కర కివీస్‌పై 69 పరుగులు చేశాడు. తాజాగా ఎస్తురూజెన్ 75 పరుగులు చేశాడు. ఈ ప్రొటీస్ ప్లేయర్ కంటే ముందు ఏ ఆటగాడు కివీస్‌పై 70 పరుగుల మార్కును దాటకపోవడం గమన్హారం.న్యూజిలాండ్‌పై కాకుండా ఓవరాల్ గా నాలుగో స్థానం లేదా అంతకంటే ముందు స్థానంలో బ్యాటింగ్ చేసిన వికెట్ కీపర్ బ్యాటర్లలో అత్యధిక వ్యక్తిగత స్కోరును నమోదు చేసిన వారిలో ఎస్టర్‌హుయిజెన్ రెండవ వ్యక్తి. 2022లో కటక్‌లో భారత్‌పై 81 పరుగుల ఇన్నింగ్స్‌తో సౌతాఫ్రికా ఆటగాడే హెన్రిచ్ క్లాసెన్ టాప్‌లో ఉన్నాడు. ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు సౌతాఫ్రికా జట్టు న్యూజిలాండ్‌కు వెళ్లింది. ఈ సిరీస్‌లో ఎస్తురూజెన్ రెండు అర్ధ శతకాలతో కలిపి మొత్తంగా 200 పరుగులు స్కోరు చేశాడు.

## ముంబైకి సాధ్యమా?



ఐపీఎల్‌పై ముంబై ఇండియన్స్‌ది చెరగని ముద్ర. ఐదుసార్లు చాంపియన్‌గా నిలవడం లీగ్‌లో ఆ జట్టు ఆధిపత్యానికి నిదర్శనం. కానీ గత ఐదు సీజన్లుగా ముంబై ప్రదర్శన అత్యంత పేలవంగా...ఐపీఎల్‌పై ముంబై ఇండియన్స్‌ది చెరగని ముద్ర. ఐదుసార్లు చాంపియన్‌గా నిలవడం లీగ్‌లో ఆ జట్టు ఆధిపత్యానికి నిదర్శనం. కానీ గత ఐదు సీజన్లుగా ముంబై ప్రదర్శన అత్యంత పేలవంగా ఉంది. 2022, 2024లో అయితే 10వ స్థానంతో తీవ్రంగా నిరాశపరిచింది. 2023లో కాసింత మెరుగ్గా మూడో స్థానం దక్కించుకుంది. 2021ని ఐదో స్థానంతో ముగించింది. గతసారి క్వాలిఫయర్-2లో పంజాబ్ కింగ్స్ చేతిలో ఓటమితో మూడో స్థానంతో వెనుదిరిగింది. సుదీర్ఘకాలం ముంబై కెప్టెన్‌గా వ్యవహరించి లీగ్‌లో జట్టును అత్యున్నత స్థాయికి చేర్చిన రోహిత్ శర్మను పక్కనబెట్టి హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు అప్పగించడం ఓ సంచలనం. రోహిత్‌ను సారథిగా తప్పించడాన్ని ముంబై ఇండియన్స్ ఫ్యాన్స్ చాలాకాలంపాటు జీర్ణించుకోలేకపోయారు. ఈ క్రమంలో హార్దిక్ పాండ్యాకు అవమానాలూ ఎదురయ్యాయి. మొత్తంగా సంధి దశనుంచి బయటపడిన ముంబై ఇండియన్స్ ఈసారి లీగ్‌లో బలమైన జట్లలో ఒకటి. మరిక ముంబై ఇండియన్స్ జట్టు టైటిళ్ల 'సిక్సర్' కొడుతుందేమో చూడాలి.

**బలం** కోర్ క్రికెటర్లను అట్టిపెట్టుకున్న ముంబై ఇండియన్స్ గత మినీ వేలంలో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, స్పిన్ ఆల్‌రౌండర్ విల్‌జాక్స్‌ను కొనుగోలు చేసి బౌలింగ్ విభాగాన్ని పటిష్ట పరుచుకుంది. పవర్ హిట్టర్ షెర్ఫానే రూథర్‌ఫోర్డ్‌ను గుజరాత్ టైటాన్స్ నుంచి, మరో ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్‌ను లఖ్‌నవూనుంచి ట్రేడింగ్ చేసుకుంది. 2019-21 సీజన్లలో పరుగులు వరద పారించిన క్వింటన్ డికాక్‌ను మళ్లీ తెచ్చుకుంది. ఈ దక్షిణాఫ్రికా స్టార్ రాకతో ముంబై బ్యాటింగ్ మరింత బలపడింది. రోహిత్ శర్మ, డికాక్ తుఫాన్ ఇన్నింగ్స్‌కు సూర్యకుమార్ యాదవ్, తిలక్‌వర్మ, విల్‌జాక్స్, హార్దిక్ పాండ్యా, నమన్ ధీర్‌ల దూకుడైన బ్యాటింగ్ తోడైతే ముంబైకి తిరుగుండదు. ఇక లోయరార్డర్‌లో మిచెల్ శాంట్నర్ బ్యాటింగ్ సత్తా అందరికీ తెలిసిందే. బుమ్రా, ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్‌తో కూడిన పేస్ బౌలింగ్ విభాగాన్ని ఎదుర్కోవడం ప్రత్యర్థులకు సవాలే. తన నాయకత్వంలో న్యూజిలాండ్‌ను టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు చేర్చిన శాంట్నర్ స్పిన్ బౌలింగ్‌తో జట్టుకు సమతూకం తెస్తాడు.

**బలహీనత** వరల్డ్ క్లాస్ స్పిన్నర్ శాంట్నర్‌తో స్పిన్ బాధ్యతలు పంచుకొనే అనుభవజ్ఞుడైన భారత బౌలర్ లేకపోవడం ముంబై జట్టులో ప్రధాన లోటు. చెన్నై, లఖ్‌నవూ వంటి టర్నింగ్ పిచ్‌లపై మయాంక్ మార్కండే, కొత్తగా తీసుకొన్న అథర్వ అంకోలేకర్ ఎలా రాణిస్తారనేది ప్రశ్నార్థకం.

**జట్టు** బ్యాటర్లు: రోహిత్ శర్మ, డికాక్, తిలక్ వర్మ, సూర్యకుమార్, షెర్ఫానే రూథర్‌ఫోర్డ్, డానిష్ మలేవార్.

ఆల్‌రౌండర్లు: హార్దిక్ పాండ్యా, విల్ జాక్స్, శాంట్నర్, రాజ్ బవ్వా, కార్బిన్ బాష్, శార్దూల్, మయాంక్ రావత్, అథర్వ అంకోలేకర్, రాబిన్ మిన్జ్, రికెల్టన్, నామన్ ధీర్.

బౌలర్లు: బుమ్రా, దీపక్ చాహర్, అశ్వనీ కుమార్, బౌల్ట్, మహ్మద్ ఇజార్, అల్లా ఘజన్ఫర్, రఘు శర్మ, మార్కండే.

**అంచనా** అత్యంత పటిష్టంగా కనిపిస్తున్న ముంబై టైటిల్ రేసులో ఉన్న ప్రధాన జట్లలో ఒకటిగా పరిగణిస్తున్నారు.

## ఆర్సీబీకి అందేనా మళ్లీ!

ఐపీఎల్ డిఫెండింగ్ చాంప్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) పేపర్‌పై బలంగా, సమతుల్యంగా కనిపిస్తోంది. కానీ, వాస్తవంలో ఆ టీమ్ పరిస్థితి మరోలా ఉంది. గాయాలు, పోటీ క్రికెట్‌కు దూరంగా ఉన్నప్లేయర్లతో...ఐపీఎల్ డిఫెండింగ్ చాంప్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) పేపర్‌పై బలంగా, సమతుల్యంగా కనిపిస్తోంది. కానీ, వాస్తవంలో ఆ టీమ్ పరిస్థితి మరోలా ఉంది. గాయాలు, పోటీ క్రికెట్‌కు దూరంగా ఉన్నప్లేయర్లతో ఇబ్బందులను ఎదుర్కొంటోంది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ జట్టుకు ప్రధాన ఆకర్షణ. 2025 సీజన్‌లో ఎవరి పాత్ర ఏంటో స్పష్టంగా తెలియడంతో.. అందరూ సమష్టిగా ఆడారు. దీంతో ఆర్సీబీ తొలిసారి టైటిల్ కలను నెరవేర్చుకొంది. కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకొన్నా.. ఈసారి మాత్రం జట్టు అంచనాలను అందుకొంటుందా? అనే అనుమానం కలుగుతోంది. గతేడాది బెంగళూరుకు టైటిల్ నెగ్గడంలో కీలకపాత్ర పోషించిన పేసర్ హాజెల్‌వుడ్ ఫిట్‌నెస్ లేమితో కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండడం ఆందోళన కలిగించే విషయం. టైటిల్ నిలబెట్టుకొనేందుకు ఆరంభం నుంచే అదరగొట్టాల్సిన బెంగళూరు.. ఆదిలోనే సవాళ్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితి.

**బలం** ఆర్సీబీ ప్రధాన బలం సమతుల్యతే. గతంలో బ్యాటింగ్ బలంతో సాగిన జట్టు.. టైటిల్ నిరీక్షణకు తెరదించేందుకు వ్యూహాత్మ నిర్ణయాలు తీసుకొంది. కోర్ టీమ్‌ను రిటైన్ చేసుకొన్న బెంగళూరు.. మినీ వేలంలో లోటుపాట్లను సవరించుకొంది. సాల్ట్, కోహ్లీ టాపార్డర్ బలంగా కనిపిస్తుండగా.. కెప్టెన్ రజత్ పటీదార్, క్రునాల్ పాండ్యాతోపాటు రొమారియో షెపర్డ్‌లాంటి ఫినిషర్లతో బ్యాటింగ్ బలంగా ఉంది. ఇక, బౌలింగ్ విభాగంలో దూకుడుతోపాటు అనుభవానికి పెద్దపీట వేశారు. గాయం నుంచి కోలుకొని హాజెల్‌వుడ్ జట్టులోకి వస్తే పేస్ దాడి మరింత పదునుతేలనుంది. క్లిష్టసమయాల్లో కూడా ఒత్తిడి గురికాకుండా నిలకడగా ఆడుతుండడం ఆర్సీబీకి ప్లస్‌గా మారింది.

**బలహీనతలు** జట్టులో చాలా మంది ఆటగాళ్లకు మ్యాచ్ ప్రాక్టీస్ సరిగా లేదు. విరాట్ కోహ్లీ లాంటి ప్లేయర్ పోటీ క్రికెట్ ఆడి నెలలవుతోంది. జనవరిలో న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లో విరాట్ బరిలోకి దిగాడు. పేసర్ భువనేశ్వర్ కూడా ముస్తాక్ అలీ టోర్నీ తర్వాత మ్యాచ్‌లు ఆడలేదు. ఇలా ప్లేయర్లు గాడిలో పడేందుకు కొంత సమయం తీసుకొంటే.. అది జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపే చాన్సుంది. బెంగళూరు బౌలింగ్ ఎక్కువగా హాజెల్‌వుడ్‌పైనే ఆధారపడడం కూడా బలహీనతగా మారింది. పైగా డిఫెండింగ్ చాంప్ అనే అంచనాలు కూడా ఒత్తిడి పెంచేలా ఉన్నాయి.

**అంచనా** ఆల్‌రౌండర్లు అధికంగా ఉండడంతో జట్టు ఎలాగోలా నెట్టుకొస్తుందని భావిస్తున్నారు. టీ20 వరల్డ్‌కప్‌లో భారత్‌ను భయపెట్టిన బెథల్ లాంటి ఆటగాడితో జట్టులో ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. క్రమంగా పుంజుకొని మరోసారి నాకౌట్ చేరగలదనే లెక్కలు వేస్తున్నారు. బ్యాటర్లు: రజత్ పటీదార్ (కెప్టెన్), దేవ్‌దత్ పడిక్కల్, విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జోర్డాన్ కాక్స్.ల్ రౌండర్లు: క్రునాల్ పాండ్యా, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, జాకబ్ బెథల్, వెంకటేష్ అయ్యర్, సాత్విక్ దేశ్వాల్, మంగేష్ యాదవ్, విక్కీ ఓస్వాల్, విహాన్ మల్హోత్రా, కనిష్క్ చౌహాన్.బౌలర్లు: జోష్ హాజెల్‌వుడ్, రసిక్ దర్, సుయాష్ శర్మ, భువనేశ్వర్ కుమార్, నువాన్ తుషార, అభినందన్ సింగ్, జాకబ్ డఫీ, యష్ దయాళ్.




## 'రాజస్థాన్' అమ్మకం.. వార్న్ కుటుంబానికి జాక్‌పాట్!



న్యూఢిల్లీ: ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్‌ను విక్రయిస్తే.. ఆస్ట్రేలియా స్పిన్ దిగ్గజం, దివంగత షేన్ వార్న్ కుటుంబానికి దాదాపు రూ. 460 కోట్ల జాక్‌పాట్ తగిలింది. వార్న్ ముందు చూపు వల్లే ఇదంతా జరిగిందనే టాక్ నడుస్తోంది. రాజస్థాన్‌ను అమెరికా టెక్ వ్యాపారవేత్త కల్ సోమానీ కన్సార్టియం రూ. 15,300 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇందులో వార్న్‌కు 3 శాతం వాటా ఉంది. 2008లో రాయల్స్ ఫ్రాంచైజీ కెప్టెన్, మెంటార్, క్రికెట్ కార్యకలాపాల పర్యవేక్షకుడిగా వార్న్‌ను ఫ్రాంచైజీ నియమించుకొంది. ఆ సమయంలో అతడు ఓ సూపర్ డీల్ కుదుర్చుకున్నాడు. తన ఫీజుతోపాటు తానాడిన ప్రతి ఏడాదికి 0.75 శాతం వాటా ఇవ్వాలనే ఒప్పందం చేసుకొన్నాడు. వార్న్ నాలుగు సీజన్లపాటు రాజస్థాన్ తరఫున ఆడడంతో.. అది మొత్తం 3 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో వార్న్ కుటుంబం ఆ వాటాను విక్రయిస్తే రూ. 450 నుంచి 460 కోట్ల వరకు దక్కించుకొనే అవకాశం ఉంది. అయితే, ఈ ఒప్పందానికి బీసీసీఐ ఆమోదం తీసుకోవాలి. షేన్ వార్న్ 2022లో గుండెపోటుతో మరణించాడు.

## స్వదేశంలో టీమిండియా నెక్ట్స్ టోర్నీలివే..!


### బీసీసీఐ షెడ్యూల్ ప్రకటన..!



గత కొంతకాలంగా టీ20 వరల్డ్ కప్ తో పాటు స్వదేశంలో వరుస సిరీస్ లతో బిజీగా గడిపిన టీమిండియా ఈ ఏడాది కూడా బిజీ షెడ్యూల్ తోనే గడపబోతోంది. ఈ మేరకు ఈ ఏడాది టీమిండియా వచ్చే సీజన్ లో ఆడే సిరీస్ ల షెడ్యూల్ ను ఇవాళ బీసీసీఐ విడుదల చేసింది. ఇందులో స్వదేశంలో వెస్టిండీస్, శ్రీలంక, జింబాబ్వేతో ఆడే సిరీస్ లతో పాటు ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కూడా ఉన్నాయి. దీంతో మరో బిజీ సీజన్ కు టీమిండియా క్రికెటర్లు సిద్ధం కావాల్సి ఉంది. ఇందులో ముందుగా భారత్ లో వెస్టిండీస్ పర్యటన ఉంది. ఇందులో మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్ లు ఉన్నాయి. సెప్టెంబర్ 27న తిరువనంతపురం, సెప్టెంబర్ 30న గౌహతి, అక్టోబర్ 3న న్యూ చండీఘడ్ లో వన్డే మ్యాచ్ లు ఉంటాయి. అలాగే అక్టోబర్ 6,9, 11, 14,17 తేదీల్లో లక్నో, రాంచీ, ఇండోర్, హైదరాబాద్, బెంగళూరులో టీ20 మ్యాచ్ లు ఉంటాయి. అనంతరం శ్రీలంక భారత్ కు వస్తుంది. ఇందులో మూడు వన్డేలు, మూడు టీ20లు ఉన్నాయి. డిసెంబర్ 13న ఢిల్లీలో తొలి వన్డేతో శ్రీలంక సిరీస్ ప్రారంభమవుతుంది. అనంతరం 16న బెంగళూరులో, 19న అహ్మదాబాద్ లో రెండు,మూడు వన్డేలుంటాయి. ఇవి ముగిశాక 22, 24, 27 తేదీల్లో రాజ్ కోట్, కటక్, పూణేలో మూడు టీ20 మ్యాచ్ లు ఉంటాయి. అనంతరం జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్ ఉంటుంది. కోల్ కతాలో జనవరి 3న తొలి వన్డే ఉంటుంది. తర్వాత హైదరాబాద్ లో జనవరి 6న, ముంబైలో జనవరి 9న రెండు, మూడు వన్డేలు ఉంటాయి. ఇవి ముగియగానే ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రారంభమవుతుంది. జనవరి 21న నాగ్ పూర్ లో తొలిటెస్టు, 29న చెన్నైలో రెండో టెస్టు, ఫిబ్రవరి 11న గౌహతిలో మూడో టెస్టు, ఫిబ్రవరి 19న రాంచీలో నాలుగో టెస్టు, ఫిబ్రవరి 27న అహ్మదాబాద్ లో ఐదో టెస్టు ప్రారంభమవుతాయి.

## (ఆర్సీబీ)పేరు మారుతుందా?.. అనన్య బిర్లా క్లారిటీ!

ఐపీఎల్ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఆర్సీబీ ఫ్రాంచైజీ ఏకంగా రూ.16 వేల కోట్లకు పైగా విక్రయించబడటం క్రీడా, వ్యాపార వర్గాల్లో సంచలనం సృష్టించింది. ఆదిత్య బిర్లా గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం ఆర్సీబీని కొనుగోలు చేసినప్పటి నుంచి ఫ్యాన్స్ మెదడులో ఒకటే ప్రశ్న మెదులుతోంది. సాధారణంగా ఐపీఎల్‌లో యాజమాన్యం మారినప్పుడు లేదా బ్రాండ్ రీబ్రాండింగ్ అవసరమైన్పుడు తమ జట్ల పేర్లను మార్చుకోవడం చూస్తుంటాం. ఈ క్రమంలో ఆర్సీబీ పేరు కూడా మారుతుందేమోనని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి. అనన్య బిర్లా క్లారిటీ ఈ నేపథ్యంలో ఊహాగానాలకు ఆదిత్య బిర్లా గ్రూప్‌లో కీలకంగా ఉన్న అనన్య బిర్లా స్వయంగా తెరదించారు. జట్టు పేరు మార్పుపై వస్తున్న వార్తలకు అనన్య బిర్లా తన సోషల్ మీడియా పోస్ట్ ద్వారా పరోక్షంగా సమాధానమిచ్చారు. ఆర్సీబీ పేరు మారబోదని స్పష్టం చేసే ఓ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌ను అనన్య బిర్లా తన స్టోరీలో షేర్ చేశారు. ఆర్సీబీ అనేది కేవలం ఓ జట్టు పేరు మాత్రమే కాదు.. అదొక ఎమోషన్ అని.. ప్రపంచవ్యాప్తంగా దానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడం కొత్త యజమానులకు ఇష్టం లేదని దీనిని బట్టి అర్థమవుతోంది. దీంతో 'రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)' అనే ఐకానిక్ పేరు అలాగే కొనసాగుతుందని స్పష్టమైంది. మరిన్ని కనుగొనండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమాచార బిర్లా గ్రూప్ కన్సార్టియంలోని భాగస్వాములు యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ నుంచి ఆర్సీబీని కొనుగోలు చేసి ఈ కన్సార్టియంలో ఆదిత్య బిర్లా గ్రూప్ ఒక్కటే కాదు.. మరికొన్ని అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ సంస్థలు కూడా ఉన్నాయి. టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్మ్ బ్లాక్‌స్టోన్, అమెరికన్ ఇన్వెస్టర్ డేవిడ్ బ్లిట్జర్‌కు చెందిన బోల్ట్ వెంచర్స్ ఇందులో భాగస్వాములుగా ఉన్నాయి. ఈ ఒప్పందం కేవలం ఐపీఎల్ జట్టుకే పరిమితం కాకుండా మహిళల ప్రీమియర్ లీగ్‌లోని ఆర్సీబీ మహిళా జట్టు హక్కులను కూడా కవర్ చేస్తోంది. ఇంత భారీ పెట్టుబడి పెట్టిన ఈ సంస్థలు ఆర్సీబీ బ్రాండ్ వాల్యూను మరింత పెంచే దిశగా అడుగులు వేస్తున్నాయి. ఫ్యాన్స్ ఖుష్.. సరికొత్త ఆశలు 2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి ఉన్న జట్లలో ఆర్సీబీ ఒకటి. ఈ జట్టుకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత 2025లో ఆర్సీబీ తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకోవడం ఆ జట్టు వాల్యూను అమాంతం పెంచేసింది. ఇప్పుడు కొత్త యాజమాన్యం రావడంతో జట్టులో మార్పులు ఉంటాయని భయపడిన ఫ్యాన్స్‌కు జట్టు పేరు మారదని తెలియడం పెద్ద ఊరటనిచ్చింది. పేరు మారకపోయినా కొత్త యజమానుల కింద మరిన్ని అత్యాధునిక సౌకర్యాలు, మెరుగైన వ్యూహాలతో ఆర్సీబీ వరుసగా ట్రోఫీలు గెలవాలని అభిమానులు కోరుకుంటున్నారు. మొత్తానికి ఆర్సీబీ అనే పేరు ఫ్యాన్స్ గుండెల్లో అలాగే ఉండబోతోంది. బిర్లా గ్రూప్ రాకతో జట్టు ఆర్థికంగా మరింత బలోపేతం కానుంది.




# మరింత బాధ్యతతో మరిన్ని మంచి సినిమాలు చేస్తాం:దర్శకుడు, నిర్మాత వేణు ఊడుగుల

**ఇప్పటి వరకు మాకు లభించిన అవార్డులు, ప్రశంసలకంటే క్రిటిక్స్ అభినందించడం పెద్ద అవార్డుగా భావిస్తున్నాం: నిర్మాత వేణు ఊడుగుల**




తెలంగాణలోని వరంగల్, ఖమ్మం సరిహద్దు గ్రామాల్లో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిన చిత్రం రాజు వెడ్స్ రాంబాయి. అఖిల్ రాజ్, తేజస్వీ రావు జంటగా నటించారు. సాయిలు కంపాటి దర్శకుడు. డా. నాగేశ్వరరావు పూజారి సమర్పణలో ఈటీవీ విన్ ఒరిజినల్స్, డోలాముఖి సబాల్టన్ ఫిల్మ్స్, మాన్సూన్ టేల్స్ బ్యానర్లపై దర్శకుడు వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. 2025లో విడుదలైన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాల్ని సొంతం చేసుకుంది. 2026 తెలంగాణ గద్దర్ అవార్డుల్లో ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, స్పెషల్ జ్యూరీ, బెస్ట్ సింగర్ విభాగాల్లో నాలుగు అవార్డులు దక్కాయి. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ చిత్ర బృందంతో గురువారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, ఫిలింక్రిటిక్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ సినిమా తీసినన వాళ్లు మగాళ్లు కాదు..సినిమాని రిలీజ్ చేసిన వాళ్లు మగాళ్లు అన్నది ఇప్పుడు ఇండస్ట్రీలో నెలకొంది. ఒకప్పుడు సినిమా నిర్మాణం అనేది చాలా ఆరోగ్యకరంగా ఉండేది. సినిమా డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ వ్యవస్థ అనేది పక్కాగా ఉండేది. కానీ ఈ రోజుల్లో సినిమా రిలీజ్ అనేది చాలా కష్టంగా మారింది. ముఖ్యంగా చిన్న సినిమాలు రిలీజ్‌కు నోచుకోవడం కానీ థియేటర్లని దక్కించుకోవడం కానీ వారం రోజుల పాటు విజయవంతంగా ప్రదర్శింపబడటం కానీ చాలా గగనమైన ఈ రోజుల్లో ఒక చిన్న సినిమాని తీసి అనూహ్య విజయాన్ని సాధించడం అనేటువంటిది చాలా అభినందించాల్సిన విషయం. కథాంశం పరంగా, నటీనటుల పెర్ఫార్మెన్స్ పరంగా చూసుకున్నట్టయితే ఈ సినిమాలో ప్రతీ ఒక్కరూ చాలా గొప్పగా నటించారు. పాత్రల్లో ఒదిగిపోయి అత్యంత సహజత్వంతో నటించారు. తండ్రి ఆవేదనని, ప్రేమికుల భవోద్వేగాలిని చాలా సహజసిద్ధంగా తెరపై ఆవిష్కరించారు. అందుకే ఈ సినిమాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా భావించే గద్దర్ అవార్డుల్ని అందించడం జరిగింది. ఈ చిత్ర బృందం చేసిన తొలి ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం అవార్డుల్ని, రివార్డుల్ని అందించిన నేపథ్యంలో ఈ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అన్నారు. దర్శకుడు, నిర్మాత వేణు ఊడుగుల మాట్లాడుతూ నాకు మొదటి నుంచి కూడా రచయితలతో, కవులతో, జర్నలిస్టులతో చాలా దగ్గరి సంబంధం ఉంది. దానికి కారణం ఏంటంటే జర్నలిజం అంటే నాకు చాలా ఇష్టం. నేను పదిహేడేళ్ల క్రితం పక్షపత్రికలో కాలమిస్ట్‌గా కెరీర్ స్టార్ట్ చేశాను. నేను డైరెక్టర్‌ని అయి ఉండకపోతే జర్నలిస్ట్‌గా ఉండేవాడిని. ఎందుకంటే క్రిటిక్ అనిపించుకోవడం అంటే నాకు చాలా ఇష్టం. కాలమిస్టుగా పని చేసినప్పుడు చాలా పుస్తకాలపై రివ్యూలు రాశాను. క్రిటిక్స్ సినిమాలని ఇలా అభినందిస్తారని నాకు తెలియదు. ప్రభు అన్న ఫోన్ చేసి ఇలా అభినందన సభ ఏర్పాటు చేస్తున్నామంటే చాలా సంతోషంగా అనిపించింది. ఇప్పటి వరకు మాకు లభించిన అవార్డులు, ప్రశంసలకంటే క్రిటిక్స్ అభినందించడం పెద్ద అవార్డుగా భావిస్తున్నాం. విమర్శకులు ఎప్పుడూ కూడా దర్శకుల దృక్కోణం నుంచి ఆలోచిస్తూ విమర్శలు చేస్తుంటారు. అప్పుడే కథ యొక్క కోషం చదివే వారికి అర్థమవుతుంది. ఇంత లోతుగా దర్శకుడిని పరిశీలిస్తున్న వారిలో విమర్శకులు మొదటి స్థానంలో ఉంటారు. అలాంటి విమర్శకులే ఈ రోజు మమ్మల్ని పిలిచి అభినందించడం మాకు చాలా సంతోషంగా ఉంది. మరింత బాధ్యతతో మరిన్ని మంచి సినిమాలని నిర్మిస్తామని తెలియజేస్తున్నాను అన్నారు. చిత్ర సమర్పకులు నాగేశ్వరరావు పూజారి మాట్లాడుతూ మంచి మనసుతో మంచి చిత్రానికి ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ వారు అభినందించడం చాలా మంచి విషయం. సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరు వారి వారి పాత్రలని అద్భుతంగా నిర్వర్తించి మంచి చిత్రాన్ని అందించారు కాబట్టే నాలుగు గద్దర్ అవార్డులు వచ్చాయి. మంచి చిత్రాన్నిఅందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. చిత్ర నిర్మాతలలో ఒకరైన రాహుల్ మోపిదేవి మాట్లాడుతూ ప్రతీ ఆర్ట్ ఫామ్‌కు విమర్శ అన్నది లేకపోతే అది సామాజిక స్పృహ కోల్పోతుంది. ఆ స్పృహని ప్రతిబింబించాలన్నా..అది నడవాలన్నా..ఒక ఆర్ట్‌కి విలువ ఏర్పడాలన్నా..అది విమర్శకుల ద్వారానే సాధ్యమవుతుంది. మాకు ఈ అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం. ఇందులో నటించిన నటీనటులు, టెక్నీషియన్స్ ఈ మూవీ కోసం ఎంతో కృషి చేశారు. ఈ ఆనందాన్ని మిలాంటి వారితో పంచుకోవడం ఎంతో ఆనందించదగ్గ విషయం అన్నారు. దర్శకుడు సాయిలు కంపాటి మాట్లాడుతూ ఈ సినిమా నేను చూసిన జీవితాలు..అంటే ఇలాంటి కథలు కూడా చెప్పొచ్చు అనిపించి రాసుకోవడం మొదలు పెట్టిన. అంలాటిది ఇక్కడి దాకా వస్తుందని నాకు తెలియదు. సినిమా ఆడి ప్రొడ్యూసర్‌కు డబ్బులు వస్తే చాలు అనుకున్నా. అవార్డ్స్ అన్నది నాకు బోనస్. ఆడుతుందా లేదా అనుకున్నా. థ్యాక్స్ టు సినిమా. సినిమా అన్నీ ఇచ్చింది. సినిమా ఏదైనా చేయగలదు. మిలాంటి మేము ఎంత బాగా తీసినా దాన్ని ప్రోత్సహించి పొగిడే వారు లేకపోతే వ్యర్థమే. మిలాంటి వాళ్లు మమ్మల్ని ప్రశంసిస్తే మస్త్ అనిపిస్తుంది..మజా వస్తుంది. మళ్లీ మంచి సినిమాలు తీయాలని మాకు ఎనర్జీనిచ్చిన మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఈ సినిమా మొదలు పెట్టడానికి కారణం ముఖ్య వ్యక్తి వేణు ఊడుగుల అన్న. వేణు అన్న లేకపోతే నేను లేను. ఎందుకంటే వేణు అన్న నాకు మంచి అవకాశం ఇచ్చాడు. ఆయన సహకారాన్ని మర్చిపోలేను. అలాగే ఈటీవీ విన్ నితిన్, సాయిగారు, బాపినీడు గారూ, నిర్మాత రాహుల్ చాలా సహకరించారు. ఫాదర్ క్యారెక్ట్ అనుకున్నప్పుడు నాకు శివాజీ రాజా గారే కావాలని పట్టుబట్టాను. నేను ఆయనని ముద్దుగా డాడీ అని పిలుస్తా. ఆయన లేకపోతే ఫాదర్ క్యారెక్టర్‌కు మరొకరిని ఊహించుకోలేను అన్నారు. నటుడు శివాజీ రాజా మాట్లాడుతూ'దర్శకుడిగా ముందు నుంచే ఈ సినిమాపై మంచి క్లారిటీ వుంది. తను పేపర్ మీదే సినిమా ఏంటన్నది చూసేశాడు. సాయి కంపాటి చాలా పెద్ద దర్శకుడు అవుతాడు. వేణు, సాయి మధ్య మంచి అనుబంధం ఉంది. గురుశిష్యులు అనుకోవచ్చు..స్నేహితులు అనుకోవచ్చు. అలాంటి ఇద్దరు లబించడం ఇండస్ట్రీ అదృష్టం. సినిమా హిట్ కాగానే నా కడుపు నిండిపోయింది. నా సినిమా హిట్ అయింది. గద్దర్ అవార్డులు రావడంతో నా గుండె నిండిపోయింది' అన్నారు. చైతూ జొన్నలగడ్డ మాట్లాడుతూ నాకు వింత వింతగా కొత్త కొత్తగా అంతా అయోమయంగా ఉంది. ఈ సినిమా సక్సెస్‌కు 70 శాతం కారణం మీడియానే. ఎందుకంటే మీడియాకు నచ్చితేనే జనాలకు నచ్చుతుంది. నటీనటులు పెర్ఫార్మెన్స్, మ్యూజిక్ గురించి బాగుందని అభినందించిన మీడియాకు థ్యాంక్స్. తొమ్మిది రోజుల్లో క్లైమాక్స్ తీశారు. ఫస్ట్ టైమ్ డైరెక్టర్ సాంగ్ లేదా.. కామెడీ సీన్ తీస్తారు కానీ డైరెక్టర్ రాము తీసిన ఫస్ట్ సీన్ క్లైమాక్స్. అన్ని చాలా కష్టపెట్టిన వ్యక్తిని నేనే అన్నారు. అనితా చౌదరి మాట్లాడుతూ ఈ ఘనత అంతా 'రాజు వెడ్స్ రాంబాయి ప్రొడ్యూసర్స్‌కి, నటీనటులు, టెక్నికల్ టీమ్‌కు దక్కుతుంది. స్క్రిన్ మీది కనిపించిన వాళ్ల కన్నా స్క్రిన్ వెనక పని చేసిన వారి హార్డ్ వర్డ్ వంద రెట్లు ఎక్కువ పెట్టిన సినిమా ఇది. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు పూర్తవుతుంది? అనే డౌట్ ఉండేది. డైరెక్టర్ దీని గురించి ఆలోచిస్తూ కళు తిరిగిపడిపోయిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఛత్రపతి సినిమా చేశాక అలాంటి క్యారెక్టర్ చేయలేదనే భావన ఉండేది. అది ఈ సినిమాతో తీరింది' అన్నారు. ఫిలింక్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల జేవీ ప్రసాద్ మాట్లాడుతూ శివాజీ రాజా అన్న ఈ సినిమాలో ఏడిపించాడు. ఈ సినిమా తెలంగాణ సినిమా అంటున్నారు. ఇది తెలంగాణ సినిమా కాదు. ఇది అన్ని ప్రాంతాల్లో ఉన్న మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి జీవితాలివి. ఆ జీవితాలను యాజిటీజ్‌గా చూపించారు. నేను స్వతహాగా కథకుడిని. నా మొదటి పుస్తకం 'సగిలేటి కథలు. ఈ పగిలేటి కథల్లో నేనోకథ రాశాను. మానంసం తిని చచ్చిపోతనా? అనే కథలోని సిమిలారిటీ ఇందులోని ఓ సన్నివేశంలో కనిపించింది. నేను రాయలసీమ వాడిని. నేను యుక్తవయసులో ఏం చూశానో అవన్నీ ఈ సినిమాలో ఉన్నాయి. ప్రతి ఒక్క పల్లెటూరి వ్యక్తి సొంతం చేసుకునే కథ ఇది. ప్రాంతాలకు, భాషలకు, యాసలకు అతీతంగా రూపొందిన అద్భుతమైన సినిమా ఇది. ఇందులో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులందరినీ అభినందిస్తున్నాను' అన్నారు. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సురేష్ కొండేటి మాట్లాడుతూ కొన్ని సినిమాలు మనం చూస్తున్నప్పుడే కచ్చితంగా అవార్డు వస్తుందని ఊహిస్తాం. సినిమా చూస్తున్నప్పుడే ఆ పల్స్ మనకి తెలిసిపోతుంది. కొన్ని అవార్డు దక్కించుకున్నవి కమర్షియల్‌గా ఆడటం తక్కువ. కానీ ఈ సినిమా కమర్షియల్‌గా సక్సెస్ సాధించింది. ఈ సినిమాకు గద్దర్ ఈవార్డ్స్ వచ్చిన సందర్భంగా కాకపోయినా ఫిల్మ్ క్రిటిక్స్ సారథ్యంలో అభినందన సభ ఏర్పాటు చేయాలనుకున్నాం. ఫిల్మ్ క్రిటిక్స్ అసోషియేషన్ అభినందించిందంటే ఐఎస్ఐ స్టాంప్‌లా అప్పట్లో భావించే వారు. అప్పట్లో గుడిపూడి శ్రీహరి లాంటి పెద్ద పెద్ద వాళ్లు ఉండేవారు. వాళ్లు చేసిన క్యార్యక్రమాలు చాలా చూసీ ఇప్పుడు ప్రభుగారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మూడేళ్ల క్రితం 'బలగం సినిమాని ఈ అసోసియేషన్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. మూడేళ్ల తరువాత మళ్లీ రాజు వెడ్స్ రాంబాయి సినిమాని అభినందిస్తున్నాం. ఫిల్మ్ క్రిటిక్స్ అసోషియేషన్ ఎప్పుడూ మంచి చిత్రాలని ప్రోత్సహిస్తూనే ఉంటుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి, సినిమాటోగ్రాఫర్ వాజిద్ బేగ్, ఎడిటర్ నరేష్ అడుప, అనితా చౌదరి, కవిత శ్రీరంగం, విక్రమాదిత్య తదితరులు పాల్గొన్నారు. ప్రశ్న - జవాబుఈ కథ దర్శకుడు చెప్పినప్పుడు మీకు నమ్మకం కలగటానికి అందులో దోహదం చేసిన అంశాలు ఏమిటీ? వేణు ఊడుగుల- మొదట నేను ప్రొడక్షన్ చేయాలని అనుకోలేదు. భవిష్యత్తులో ప్రొడ్యూస్ చేయాలనే ఆలోచన ఉండే కానీ ఇప్పుడే ప్రొడ్యూసర్ కావాలనే ఆలోచన నాకు లేదు. అదే టైమ్‌లో సాయిలు కంపాటి నా దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్గా పని చేయడం కోసం వస్తుండే వాడు. సురేష్ బొబ్బిలి అతన్ని నా దగ్గరికి తీసుకొచ్చాడు. అతను మాట్లాడుతుంటే, అతను మాట్లాడే విధానంలో నాకు నిజాయితీ కనిపించింది. అతను మాట్లాడటమే హృదయంతో మాట్లాడుతున్నట్టుగా అనిపించింది. వీడెవడో మనలాడే ఉన్నాడే అనిపించింది. అప్పుడు అతన్ని రమ్మని చెప్పాను. అప్పుడు తను ఒక సంఘటన జరిగింది అని చెప్పాడు. బాగుందే రానీ ఫస్ట్ సినిమా రిస్క్ ఏమో ఒకసారి ఆలోచించు. నేనైతే నీకు కచ్చితంగా సహాయం చేస్తా. సినిమా మెటీరియలైజ్ కావడానికి నేను సహాయం చేస్తా. అయితే ఫస్ట్ సినిమా రిస్క్ అవుతదేమో ఆలోచించు అన్నాను. తేదన్నా మీరు కథ విన్నండి.విన్న తరువాత చెప్పండి అన్నాడు. నెక్ట్ డే కథ చెప్పినప్పుడు జరిగిన సంఘటనని కథగా విన్నప్పుడు నాకు బాగా నచ్చింది. బాగా ఎట్రాక్ట్ అయిన. దీన్ని ప్రొడ్యూస్ చేస్తా అని మాటిచ్చిన. ఎందుకంటే డైరెక్టర్స్ రెండు రకాలు. ఒకరు మైండ్‌తో చేస్తే మరొకరు హార్ట్‌తో చేస్తారు. హార్ట్ ఇంటలిజెంట్స్ ఉంటారు. హార్ట్ ఇంటలిజెన్స్‌తో జనాల్ని ఆకట్టుకోగలుగుతారు. హృదయాన్ని టచ్ చేయగలరు. రాము కథని రాసిన విధానంలో హార్ట్ ఇంటలిజెన్స్ నన్ను ఎట్రాక్ట్ చేసింది. వెంటనే నేను అప్పుడు ఈటీవీ విన్ వారికి నేను ఈ కథని పిక్ చేశాను. చెప్పగానే వాళు ఒప్పుకోవడం కూడా అదృష్టం. వారు అంగీకరించకపోతే నేను ఇంత త్వరగా ప్రొడ్యూసర్‌ని అయ్యేవాడిని కాదు.వాళ్లకు ఈ సందర్భంగా థ్యాంక్స్ చెబుతున్నాను.చైతన్య గారు మిమ్మల్ని బయట చూసి స్క్రీన్‌పై చూస్తే షాకింగ్‌గా ఉంది. యాక్టింగ్‌లో ఏమైన ప్రత్యేకమైన శిక్షణ తీసుకున్నారా? చైతన్య జొన్నలగడ్డ- అలాంటిది ఏమీ లేదు. నాకు యాక్టింగ్ రాదు కాబట్టే నేచురల్‌గా నటించగలిగానేమో. వేణు ఊడుగుల గారు నిర్మాతగా ఇలాగే కొనసాగుతారా? దర్శకుడిగా కొనసాగుతూనే నిర్మాణం కూడా కంటిన్యూ చేస్తారా? ఇంతకు ముందు పెట్టుబడి కథలని నిర్ణయించేది. కానీ ఇప్పుడు కథలే పెట్టుబడిని నిర్ణయించే సానుకూలమైనటువంటి వాతావరణంలో ఇండస్ట్రీ వుంది కాబట్టి ప్రొడక్షన్‌ని కొనసాగిస్తాను. ప్రస్తుతం ఒకటి రెండు ప్రాజెక్ట్‌లు లైన్‌లో ఉన్నాయి. అయితే డైరెక్షన్ కే నా తొలి ప్రాధాన్యత. చాలా మంది దర్శకులు నిర్మాతలుగా బాధ్యతలు చేపట్టాలంటే చాలా రిస్క్‌గా భావిస్తున్నారు. అనిల్ రావిపూడి కూడా ఆ ఒక్కటి తప్ప ఏదైనా చేస్తాను అంటున్నారు. ఆయన ప్రొడక్షన్‌లోకి రావడానికి ఆసక్తిని చూపించడం లేదు. అలాగే చాలా మంది ప్రొడ్యూసర్లు డైరెక్షన్ నా వల్ల కాదు అంటూ దూరంగా ఉంటున్నారు. మీ రెండు పడవల ప్రయాణంలో మిమ్మల్ని ఏది డామినేట్ చేసింది? ఏది ఇష్టంగా అనిపించింది? వేణు ఊడుగుల- డైరెక్షన్ అనేది నా మెయిన్ ఎక్స్‌ప్రెషన్. నేను చెప్పాలనుకున్న కథల్ని నా డైరెక్షన్‌లో చెప్పాలనుకుంటాను. నిర్మాణం అనేది డైరెక్షన్ నుంచి నిర్మాణం వైపు షిఫ్ట్ అవ్వడం కాదు. అదొక నా కెరీర్ ఎక్స్‌టెన్షన్. ఇప్పుడున్న పరిస్థితులల్లో రాహుల్ మోపిదేవి, నాగేశ్వరరావు పూజారి లాంటి వ్యక్తుల సపోర్ట్ నాకు ఉంది కాబట్టి కంటెంట్ బేస్డ్ చిన్న సినిమాలు చేయాలనుకుంటున్నాను. పూజారి నాగేశ్వరరావు గారు మీ ప్రొఫెషన్‌లో ఎంతో బిజీగా ఉన్న మీరు నిర్మాణ రంగం వైపు రావడానికి ప్రధాన కారణం ఏమిటీ? నాగేశ్వరరావు పూజారి - మంచి కథ. దీన్ని జనాలకు చెప్పాలని నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టాను. ఎందుకంటే సినిమాలతో సమాజంతో మార్పు తీసుకురావాలన్నదే నా ఉద్దేశ్యం. నేను నాలుగు గోడల మధ్య మాట్లాడితే ఎవరికీ అర్థం కాదు. నేను చెప్పే సందేశం చాలా మందికి రీచ్ కాదు. సమాజంలో మార్పు తేవడానికి కల అన్నది ప్రధాన కారణం కాబట్టి మంచి కథలని జనాలకు అందించాలనే ఉద్దేశ్యంతోనే నిర్మాణ రంగంలోకి ప్రవేశించడం జరిగింది. శివాజీరాజాగారూ ఎన్నో పాత్రలు ఆల్ రెడీ మీరు చేసి ఉన్నారు. ఇప్పటి వరకు ఎన్నో అద్భుతమైన క్యారెక్టర్లు చేశారు. ఈ సినిమా ఆఫర్ వచ్చినప్పుడు ఈ మూవీ గెటప్ చూపించినప్పుడు నేను ఆశ్చర్యపోయాను. ఈ క్యారెక్టర్ చేసినప్పుడు మిమ్మల్ని మరో మెట్టు ఎక్కిస్తుందనే భావన మీకు కలిగే ఉంటుంది. ఈ సినిమా విషయంలో మీకు లభించిన మర్చిపోలేని మెమొరబుల్ ఇన్సిడెంట్స్ గురించి ఏమైనా చెబుతారా? శివాజీ రాజా - ఈ సినిమానే ఓ మెమొరబుల్ ఇన్సిడెంట్. ఇన్ని సినిమాలు చేసినా కూడా తెలంగాణలో మారుమూల గ్రామాలకు వెళ్లి చేయడం అనేది చాలా తక్కువ. నాకు కష్టం అనిపించింది. డైరెక్టర్ రాము చిన్న చిన్న వాటిని కూడా పట్టుకోవడం కష్టం అనిపించింది. పైకి అలా ఉంటాడు కానీ ఒక్క సారి షాట్ రెడీ అనగానే ప్రతి చిన్న విషయాన్ని జాగ్రత్తగా గమనిస్తాడు. అతనితో చాలా జాగ్రత్తగా ఉండాలి. కొన్ని సీన్‌లలో డబ్బింగ్‌లో సరి చేసుకున్నాను. చైతన్య జొన్నలగడ్డ.. హీరోగా మీ సోదరుడు సిద్ధూ జొన్నలగడ్డ ఎంత పేరు తెచ్చుకున్నారో ఈ ఒక్క క్యారెక్టర్‌తో మీరు అంత పేరు తెచ్చుకున్నారు. నన్ను ఈ ఒక్క క్యారెక్టర్‌తో మింగేశావని అన్నారా? చైతన్య జొన్నలగడ్డ- ఈ స్థాయికి రావడానికి నేను ఎనిమిదేళ్లు కష్టపడ్డాను. నువ్వు వచ్చిన మూడేళ్లకే ఇంత పేరొచ్చింది. అవార్డు కూడా ఇచ్చారు. అవార్డులు వస్తాయని ఊమించారా? చైతన్య జొన్నలగడ్డ- లేదండి అస్సలు ఊహించలేదు. అవార్డులు ప్రకటించిన రోజు వరుసగా ఫోన్‌లు వస్తున్నాయి. వేణు ఊడుగుల అన్న ఏమో ఫోన్ చేసి ఏం చేస్తున్నావ్ అని అడిగాడు. ఏమైంది అంటే ఒకసారి న్యూస్‌లో ఏమొస్తుందో చూసుకో అన్నాడు. న్యూస్ చూసి షాక్ అయ్యాను. నాగేశ్వరరావు పూజారి గారు మీరు బిజీయెస్ట్ లాయర్. అలాంటి మీరు ఈ సినిమా ప్రొడక్షన్‌లోకి రావాలనే మీ ఆలోచనకు స్ఫూర్తి ఏమిటి? మనిషికీ సినిమాకు అవినాభావ సంబంధం ఏందంటే ఊపిరి. సినిమా అనేది ఊపిరి. ప్రపంచంలో ఎక్కడున్నా కూడా జసినిమా అనేది జనాలని ప్రభావితం చేస్తుంది కాబట్టి ఆ జనాలలో మార్పుని చూడటానికి సినిమా ద్వారా ఆ మార్పుని తీసుకురావాలనే ఉద్దేశ్యంతో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టాను.తొలి సినిమాతో అద్భుతమైన విజయాన్ని సాధించారు కాదా.. మీ ప్రయాణం ఎలా ఉండబోతోంది? ప?రొడ్యూసర్‌గా కొనసాగుతారా? నాగేశ్వరరావు పూజారి- ఖచ్చితంగా. ఫస్ట్ నేను మా వేణు ఊడుగుల అన్నకు అభినందనలు చెప్పాలి. ఎందుకంటే తొలి సినిమాతోనే థియేటర్లో పేరు పడిబ్లాక్ బస్టర్ అయి గద్దర్ అవార్డ్స్ వచ్చాయి కాబట్టి చాలా సంతోషంగా ఉన్నాను. దీని తరువాత మా ప్రొడక్షన్‌లో కంటిన్యూగా మా వేణు అన్న సహకారంతో సినిమాలు చేస్తాం. ప్రస్తుతం మూడు నాలుగు సినిమాలు ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. రాహుల్ మోపిదేవి...మీరు యంగ్ ప్రొడ్యూసర్. మీ పేరు చెప్పగానే పెద్దాయన అనుకున్నాం. మీరు చూస్తే చాలా యంగ్ గా ఉన్నారు. మీ మొదటి సినిమాకే ఇలాంటి అప్లాజ్ రావడంఎలా అనిపించింది? గతంలో ఏదైనా అనుభవం ఉందా? గతంలో ఒకటి రెండు సినిమాలు చేసిన అనుభవం ఉంది. అయితే ప్రొడక్షన్ పరంగా మాత్రం ఇదే ఫస్ట్ మూవీ. చాలా నేర్చుకున్నాను.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**